RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

కర్నూలు సంపుటి : 03 సంచిక : 338 | గురువారం 14-03-2024 | పేజీలు :04 వెల:రూ. 2.00

## 2018 గ్రూప్-1 మెయిన్స్ రద్దు తీర్పు.. ఆందోళన వద్దన్న ఏపీ ప్రభుత్వం

గుంటూరు: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ంఖఖూఅ) 2018లో నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రద్దు చేసింది.ఈ మేరకు మెయిన్స్‌ను మళ్లీ ఆరు నెలల్లోపు నిర్వహించాలంటూ బోర్డుకు తాజాగా ఆదేశాలు జారీ చేసింది. అయితే ఉద్యోగులు ఆందోళన చెందవద్దని ఏపీ ప్రభుత్వం భరోసా ఇస్తోంది.2018లో 167 పోస్టులతో గ్రూప్ వన్ నోటిఫికేషన్ రిలీజ్ చేసింది ఏపీపీఎస్సీ. అయితే.. డిజిటల్ ఎవాల్యుయేషన్ తర్వాత రెండుసార్లు మూల్యాంకన చేశారంటూ హైకోర్టుని అశ్రయించిన కొందరు అభ్యర్థులు. అయితే తాము నిబంధనల ప్రకారమే మూల్యాంకనం నిర్వహించామని ఏపీపీఎస్సీ వాదించింది. ఈ క్రమంలో ఇరువర్గాల వాదనల అనంతరం.. మళ్లీ మెయిన్స్ నిర్వహించాల్సిందేనని జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఆదేశాలిచ్చారుఅయితే హైకోర్టు తీర్పుపై గ్రూప్ వన్ ద్వారా ఎంపికైన ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. ఎలాగైనా ఉద్యోగుల ప్రయోజనాలు కాపాడి తీరతామని అంటోంది. ఈ క్రమంలో.. ఈ సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీల్‌కు వెళ్తామని ప్రకటించింది.

విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిటి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

# 16న ఇడుపులపాయకు సిఎం జగన్

### అక్కడే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన



అమరావతి,మార్చి13: ఆంధ్రప్రదేశ్‌లో 'అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయం'ను చూపెడుతూ మరోసారి అధికారం దక్కించుకునే దిశగా వైఎస్సార్‌సీపీ అడుగులు వేస్తోంది. ఇప్పటికే గరిష్టంగా శాసన సభ స్థానాలకు, పార్లమెంట్ నియోజకవర్గాలకు సమన్వయకర్తలను నియమించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అభ్యర్థుల తుది ప్రకటనకు రంగం సిద్ధమైంది. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 16వ తేదీన వైస్సార్ జిల్లా ఇడుపులపాయకు వెళ్లనున్నారు. వైఎస్సార్ ఘాట్ వేదికగా.. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిచే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను స్వయంగా ప్రకటించనున్నారు. 2019 ఎన్నికల సమయంలోనూ ఇడుపులపాయ నుంచే అభ్యర్థుల లిస్ట్‌ను ఆయన ప్రకటించిన సంగతి గుర్తుండే ఉంటుంది. 16వ తేదీ నాటి ప్రకటన అనంతరం సీఎం జగన్ ఎన్నికల ప్రచారంలోకి దిగుతారని సమాచారం. ఉత్తరాంధ్ర నుంచి సిద్ధం గర్జనతో ఎన్నికల శంఖారావం పూరించిన సీఎం జగన్..మళ్లీ అదే ప్రాంతం నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ఈ నెల 18వ తేదీన ప్రచారం మొదలుపెడతారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ఇచ్ఛాపురం నుంచి మొదలుపెట్టి అదేరోజు విజయవాడ వెస్ట్, నెల్లూరు రూరల్‌లో ఆయన ప్రచారంలో పాల్గొనచ్చని తెలుస్తోంది. ఇలా రోజుకు రెండు లేదంటే మూడు బహిరంగ సభలు, రోడ్ షోలో సీఎం జగన్ పాల్గొనేలా పార్టీ వర్గాలు ఒక షెడ్యూల్‌ను రూపకల్పన చేస్తున్నాయి. ఇప్పటికే పార్టీ ముఖ్య నేతలు రూట్ మ్యాప్ పైన చర్చించినట్లు తెలుస్తోంది. క.. వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల జాబితా దాదాపు ఖరారైంది. ఒకటి రెండు మార్పులతో సమన్వయకర్తల చివరి జాబితాను సైతం సిద్ధం చేసినట్లు సమాచారం. ఒకట్రెండు రోజుల్లో ఆఖరి జాబితా విడుదల కానుందని వైఎస్సార్‌సీపీ శ్రేణులు చెబుతున్నాయి. ఇక.. ఇప్పటివరకు విడుదలైన జాబితాల వారీగా చూస్తే.. 77 అసెంబ్లీ స్థానాలకు, 23 పార్లమెంట్ స్థానాలకు ఇన్‌ఛార్జిలను నియమించింది. ఇక ఈ ఇన్‌ఛార్జిలనే ఎన్నికల్లో దాదాపుగా అభ్యర్థులుగా ఖరారు చేశామని.. ఒకట్రెండు చోట్ల మార్పులు ఉంటే ఉండొచ్చని మంగళగిరిలో జరిగిన పార్టీ కీలక సమావేశంలో పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్వయంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆఖరి జాబితాతో ఎన్నికల్లో పోటీకి దించబోయే అభ్యర్థుల్ని దాదాపుగా ప్రకటించేసినట్లవుతుంది. ?మరోవైపు మేదరమెట్లలో జరిగిన ఆఖరి సిద్ధం సభలో.. త్వరలో మేనిఫెస్టో ప్రకటన ఉంటుందని కూడా సీఎం జగన్ ప్రకటించారు. ఈ క్రమంలో.. వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో రూపకల్పన కూడా దాదాపు సిద్ధం అయ్యిందనే తెలుస్తోంది. గత ఎన్నికల సమయంలో ప్రకటించిన మేనిఫెస్టోలో 99.5? అమలు చేసింది విదితమే. దీంతో.. ఈ ఎన్నికల కోసం సీఎం జగన్ ప్రకటించబోయే మేనిఫెస్టో 'ఎలా ఉండబోతుందా?' అని రాష్ట్ర ప్రజలతో పాటు రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి.

## నెలాఖరు నాటికి పన్ను బకాయిలు వసూలు చేయాలి:అధికారులకు ఆర్డీ ఆదేశం



సామర్లకోట శ్రీ ప్రస్థానం ప్రతినిధి:మున్సిపాలిటీలో ఉన్న అన్ని రకాల పన్నులను నూరుశాతం ఈ నెలాఖరుకల్లా వసూలు చేయాలని మున్సిపల్ రిజినల్ డైరెక్టర్ ఎన్.వి.వి.సత్య నారాయణ ఆదేశించారు.సామర్లకోట,పెద్దాపురం మున్సిపల్ కార్యాలయాలను మున్సిపల్ ఆర్డి బుధవారం సాయంత్రం సందర్శించారు.ఈ సందర్భంగా మున్సిపల్ రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులతో పన్నుల వసూలుపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.2023-24 ఆర్థిక సంవత్సరం ఈ నెలాఖరుతో ముగుస్తున్నందున ఇప్పటి వరకూ ఎంతశాతం వసూలు జరిగిందని ఆరా తీశారు.కాగా ఈ నెలాఖరుకల్లా పూర్తిస్థాయిలో పన్నులు వసూలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పన్నుల చెల్లింపులో ప్రభుత్వం ఇచ్చే వడ్డీ రాయితీపై ప్రచారం జరిపి ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.ఇంకా పలు అంశాలపై ఆర్డి మాట్లాడుతూ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జె.రామారావు,రెవిన్యూ,టౌన్ ప్లానింగ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## చర్చికి కుర్చీలను అందజేసిన ఎంపీటీసీ.

### సంఘ పెద్దలకు కుర్చీలను అందజేస్తున్న ఎంపీటీసీ భగవాన్.

నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల పరిధిలోని బీరవోలి గ్రామంలోని సిఎస్ఐ చర్చికి కోటకొండ గ్రామ ఎంపిటిసి భగవాన్ కుర్చీలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ పెద్ద మనుషులు మాట్లాడుతూ చర్చికి మీ వంతుగా కుర్చీలను అందజేయాలని ఎంపిటిసి భగవాన్ ను అడగడం జరిగిందన్నారు. ఇందుకు స్పందించిన భగవాన్ చర్చికి తన సొంత నిధులతో 20 కుర్చీలను అందజేయడం జరిగిందన్నారు. అనంతరం ఎంపీటీసీ భగవానును సంఘ పెద్దలు పార్టీలకు , కులాలకు అతీతంగా మంచి మనసుతో అడిగిన వెంటనే స్పందించడంతో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీరవోలి గ్రామస్తులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.



## వైసిపి నిర్ణయంతో మనసు గాయమైంది

### కావాలనే నన్ను పక్కన పెట్టారు
### సర్వేలన్నీ అనుకూలంగా ఉన్నా పట్టించుకోరా
### జగన్‌ను కలవకుండా చేస్తున్న తీరు బాధగా ఉంది
### మీడియా సమావేశంలో తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి

విజయవాడ,మార్చి13 : వైసీపీ అధిష్టానం చేసిన పనికి తన మనసు గాయపడిందని, వ్యక్తిగతంగా తాను చాలా బాధపడ్డానని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే రాజకీయాలకు, వైసీపీ పార్టీకి కొంత కాలం దూరంగా ఉండనున్నట్టు చెప్పారు. తిరువూరు నియోజకవర్గంలో పదేళ్లు తాను పార్టీ కోసం కష్టపడ్డానని ఆయన తెలిపారు. తిరువూరులో తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి ఈ మేరకు మాట్లాడారు. 2014లో తాను గెలిచిన వెంటనే మున్సిపల్ ఎన్నికలు వచ్చాయి. పార్టీ క్యాడర్‌లోని నేతలందరినీ ప్రజా ప్రతినిధులుగా చేశాం. 2014లో మున్సిపల్, గ్రామ పంచాయితీల్లో ఓటమి చవి చూశాం. కానీ ఎమ్మెల్యేగా మాత్రం క్యాడర్ సహకారంతో గెలిచాను. ప్రతి పక్షంలో ఉన్నవారు సైతం మా గెలుపులో భాగస్వామ్యం అయ్యారు. పార్టీ కార్యక్రమాల్ని తుచా తప్పకుండా ప్రచారం చేశాం. క్యాడర్‌ను బలోపేతం చేశాం. 2021లో మున్సిపాలిటీని వన్ సైడేడ్‌గా గెలిపించుకున్నాం. 63 ఎంపీటీసీలకు 61 గెలిచాం. నాలుగు జడ్పీటీసీలను ఎంపీపీలను గెలిచాం. ఎమ్మెల్యే ఫండ్, సొంత నిధులతో తిరువూరు నియోజకవర్గన్ని అభివృద్ధి చేశా. చైర్మన్ పీఠం మార్పు కోసం 16 మంది కౌన్సిలర్ల ఆమోదంతో మరొకరికి అవకాశం కల్పించేందుకు చూశాం. కానీ అధిష్టానం ఆదేశాలతో నిలిచిపోయింది. కష్టపడితేనే సీటు అన్నారు. ఎండ, వాన, చలి అనే తేడా లేకుండా ప్రతి గడప గడపకు తిరిగి కష్టపడ్డాను. రాష్ట్రంలో గడప గడపను మొదటగా నేనే పూర్తి చేశాను. సీఎం జగన్ రివ్యూ పెట్టారు. ప్రతి రివ్యూలో మొదటి పది స్థానాల్లో నేను ఉన్నాను. తిరువూరులో 69? నేనే కావాలని సర్వేల్లో తేలింది. అభ్యర్థి నేనే అని చెప్పారు. కానీ మళ్లీ సర్వే చేశారు. తిరువూరులో ఎందుకు నన్ను కాదని సర్వే చేశారు.

## కవయిత్రి మొల్లకు సిఎం జగన్ నివాళి



అమరావతి,మార్చి13 : 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ మొల్ల జయంతి సందర్భంగా సిఎం జగన్ ఆమెకు నివాళి అర్పించారు. మొల్ల జయంతి సందర్భంగా ఆమె చిత్రపటం వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి సందర్భంగా సీఎం క్యాంప్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి సీఎం జగన్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్‌లు వరుదు కళ్యాణి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఏపీ శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ మండేపూడి పురుషోత్తంలు పాల్గొని నివాళులు అర్పించారు. ఇక, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మొల్ల జయంతిని అధికారికంగా నిర్వహిస్తోంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసింది.

## పోలింగ్ శాతం పెంచే లక్ష్యంగా జిల్లాలో జోరుగా స్వీప్ కార్యక్రమాలు...!

### 92% శాతం ఓటింగ్ పెంచాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశం...!
### విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 191 జడ్పీ పాఠశాలలలో, 07 మునిసిపల్ స్కూల్స్ లో చదువుతున్న భవిష్యత్తు ఓటర్లుతో అవగాహనా కార్యక్రమాలు....!



మార్చ్ 13 ఏలూరు ప్రస్థానం న్యూస్ రానున్న ఎన్నికలలో జిల్లాలో ఏథికల్ ఓటింగ్ జరిగే విధంగా, పోలింగ్ శాతం పెంచే లక్ష్యంగా స్వీప్ కార్యక్రమాలు జరుగుతున్నాయని స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. ఈదర సుబ్బమ్మదేవి నగర ప్రాథమికొన్నత పాఠశాల విద్యార్థులతో ఓటుహక్కు వినియోగంపై ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించి భవిష్యత్తు ఓటర్లతో ఓటుహక్కు వినియోగంపై మాట్లాడారు. 2019 సర్వత్రిక ఎన్నికలలో 79.77% రాష్ట్రంలో పోలింగ్ నమోదు కాగా ఏలూరు జిల్లాలో 83.75% నమోదు అయ్యిందన్నారు. జిల్లాలో అత్యల్పంగా ఏలూరు నియోజకవర్గంలో ఓటింగ్ శాతం 68.10%గా నమోదయ్యిందని, ఇది రాష్ట్ర అవేరేజ్ కన్నా తక్కువని భవిష్యత్తు ఓటర్లు అయినా విద్యార్థులకు వివరించారు. జిల్లాలో 409 పోలింగ్ కేంద్రాలలో రాష్ట్రలో నమోదైన పోలింగ్ శాతం కన్నా తక్కువ ఓటింగ్ నమోదు అయ్యిందని దీనికి ప్రధాన కారణం పట్టణ ప్రాంతాలలో ఉన్న ఎగువ శ్రేణి వర్గం, యువత ఓటింగ్ ప్రక్రియలో భాగస్వామ్యం కాకపోవడమని అన్నారు. అందుకే రానున్న ఎన్నికలలో 92% ఓటింగ్ శాతం పెంచే విదంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఓటర్స్ టర్న్ అవుట్ ప్రణాళికను ఆమోదించారని దానిలో భాగంగా జిల్లాలో అన్ని ప్రాంతాలలో స్వీప్ కార్యక్రమాలు చేపడుతూ ఓటర్లను చైతన్య పరుస్తున్నామని డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. ఓటుహక్కు వినియోగంపై అవగాహన పెంచుకున్న విద్యార్థులు తమతమ తల్లితండ్రులను, బంధువులను చైతన్య పరిచి ఓటుహక్కు వినియోగించుకునే విధంగా సహకరించాలని డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ కోరారు. అనంతరం విద్యార్థులతో నినాదాలు చేయిస్తూ ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ మహమ్మద్ షరీఫ్, కె. లీలా ధరిణి, మాధవి లత తదితరులు పాల్గొన్నారు. ఒక్కరోజులో 40000 మంది విద్యార్థులతో స్వీప్ కార్యక్రమాలుజిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో భవిష్యత్తు ఓటర్లు అయినా విద్యార్థులతో అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.అబ్రహం అన్నారు. జిల్లా వ్యాప్తంగా 191 జడ్పీ స్కూల్స్ లో, 7 మునిసిపల్ స్కూల్స్ లో విద్యార్థులతో క్విజ్, ర్యాలీలు, మానవహారాలు



తదితర కార్యక్రమాలు చేపట్టగా సుమారు 40000 మంది విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారని, అలాగే 3500 మంది అంగన్వాడీ సిబ్బంది పాల్గొని 40000 ఓటర్ల భాగస్వామ్యంతో జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, మానవహారాలు చెప్పట్టడం జరిగిందని అన్నారు.

## అభివృద్ధి చూసి ఓటు వేయండి. ఎమ్మెల్యే గంగుల

### .వైయస్సార్ చేయూత కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిజేంద్రా రెడ్డి.



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-అభివృద్ధి చూసి ఓటు వేయాలని కోరుతూ అభివృద్ధి చేస్తాము ఆదరించండి అంటూ కల్లి బొల్లి మాటలు చెప్పే నాయకులను నమ్మకండని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, రాష్ట్ర జల వనరుల శాఖ సలహాదారుడు గంగుల ప్రభాకర్ రెడ్డిలు అన్నారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో అక్కా చెల్లెళ్లు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ చేయూత నాలుగవ విడత కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైయస్సార్ చేయూతకు ఎంపికైన లబ్ధిదారులైన మహిళలకు మంజూరైన 4 కోట్ల 81 లక్షల మెగా చెక్కును అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి ప్రజల సంక్షేమ కోసం చేయని అభివృద్ధిని మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేయడం దేశం గర్వించదగ్గ విషయమన్నారు . రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు చేయూతను భరోసాను కల్పిస్తూ రాష్ట్రం ముందుకెళుతుందన్నారు. రేపు త్వరలో రానున్న ఎన్నికల సందర్భంగా ప్రజలకు మాయమాటలు చెబుతూ మమ్మల్ని గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని వస్తారని అలాంటి రాజకీయ పార్టీ నాయకులను ఎప్పటికీ నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి, ఎంపీపీ బాలస్వామి, జెడ్పిటిసి మాధవి, గ్రామ సర్పంచి విజయలక్ష్మి, వైఎస్ఆర్సిపి నాయకులు తిమ్మయ్య, ప్రసాదరెడ్డి, పోశం లక్ష్మీకాంత్ రెడ్డి, చెన్నప్ప, చంద్రశేఖర్ రెడ్డి, రమణారెడ్డి,జాకీర్ హుస్సేన్, దేగాని వెంకటేష్, నాగేష్, కొల్లం పుల్లయ్య, ఎంపీడీవో రామచంద్ర, ఏపీఎం కల్పలతా , వెలుగు సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.



# సంపాదకీయం

గురువారం 14-03-2024

## కలవరపెడుతున్న ఎర్ర సముద్రం

ప్రపంచ నౌకా వాణిజ్యంలో కీలకమైన ఎర్ర సముద్రం ద్వారా ప్రయాణం సాగించే వాణిజ్య నౌకలపై హూతీ తిరుగుబాటుదారుల దాడులు అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలను తీవ్రంగా కలవరపరుస్తున్నాయి. అగ్రరాజ్యం అమెరికా.. యుద్ధానికి దిగింది. యెమెన్‌లోని హౌతి తిరుగుబాటుదారుల స్థావరాలపై బాంబుల వర్షాన్ని కురిపించింది. సుదీర్ఘ విరామం తరువాత అమెరికా ప్రత్యక్ష యుద్ధానికి దిగడం, అది కూడా మధ్య తూర్పు దేశంపై కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. బ్రిటన్ సహా వివిధ దేశాల సహకారంతో ఈ దాడులకు పూనుకుంది అమెరికా. బ్రిటన్, ఆస్ట్రేలియా, బహ్రెయిన్, కెనడా, నెదర్లాండ్స్ దేశాలు.. ఈ దాడుల్లో అమెరికా సైన్యానికి తమవంతు సహాయ, సహకారాలను అందించాయి. త్వరలో భారత్ కూడా తన నిర్ణయాన్ని ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడినట్టయింది. ఈ దేశంలోని హౌతి తిరుగుబాటుదారుల స్థావరాలపై వైమానిక దాడులను ప్రారంభించినట్లు ఆ దేశాధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. సముద్ర మార్గాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకుంటూ భయభ్రాంతులకు గురి చేస్తోన్న హౌతి తిరుగుబాటుదారుల స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు వైట్ హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది. కొద్ది రోజులుగా ఆసియా సహా పలు పాశ్చాత్య దేశాలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోన్నారు యెమెన్‌లోని హౌతి తిరుగుబాటుదారులు. యెమెన్‌కు ఆనుకుని ఉన్న ఎర్ర సముద్రంపై పట్టును సాధించారు. ఈ మార్గంలో తిరుగాడే నౌకలను తమ ఆధీనంలో తెచ్చుకుంటోన్నారు. సిబ్బందిని అపహరిస్తోన్నారు. ఇటీవలే భారత్‌కు చెందిన నౌకను కూడా హౌతీ రెబెల్స్ స్వాధీన పర్చుకున్న విషయం తెలిసిందే. ప్రపంచాన్ని చుట్టుముట్టిన ఆర్థిక మాంద్యానికి తోడు సరకుల రవాణా వ్యవస్థను హూతీలు దెబ్బ తీయడం వల్ల ద్రవ్యోల్బణం మరింతగా విజృంభిస్తుందని ఆర్థికవేత్తలు ఆందోళన చెందుతున్నారు. సంక్షుభిత గాజాపై ఇజ్రాయెల్ యుద్ధానికి ప్రతీకారంగా ఎర్ర సముద్రంలో దాడులు చేస్తున్నామని హూతీలు ప్రకటించారు. హూతీలను నిరోధించి ఎర్ర సముద్రం ద్వారా నౌకా రవాణాను సురక్షితం చేయడానికి అమెరికా, యుకె మిలిటరీ దాడులను ఉధృతం చేసినా హూతీలు వెనక్కి తగ్గడం లేదు. ఎర్ర సముద్ర నౌకలపై దీర్ఘ కాల దాడుల ఫలితంగా ప్రపంచంలోని అనేక దేశాల్లో ఆయిల్, గ్యాస్, బియ్యం, గోధుమలు వంటి నిత్యావసరాల ధరలు మరింతగా పెరిగి పేద దేశాల్లో ఆకలి చావులు కూడా సంభవిస్తాయని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. అయినా పెద్దన్నలా వ్యవహరించే అగ్ర రాజ్యాలు గాజా సంక్షోభాన్ని పరిష్కరించడానికి బదులు హూతీలపై దాడులు చేయడం అగ్నికి ఆజ్యం పోయడమేనని వారు అంచనా వేస్తున్నారు. హూతీల దాడుల ఫలితం ప్రస్తుతం కొన్ని దేశాలకే పరిమితమైనా ముమ్ముందు భారత్‌తో సహా అన్ని దేశాలు పెరిగే ధరలతో సతమతంకాక తప్పదని ఆర్థికవేత్తలు ప్రమాద ఘంటికలను మోగిస్తున్నా పెద్ద దేశాల పాలకులు మేల్కోవడం లేదు. ప్రపంచ వాణిజ్యంలో కీలకమైన ఎర్ర సముద్రంలో ఇప్పటి దాకా 40 వాణిజ్య నౌకలపై దాడులు జరిగాయి. ఉద్యోగాలు చేయడమంటే ప్రాణాలతో చెలగాటమేనని నౌకల సిబ్బంది చెబుతున్నారు. నౌకల యజమానులు కూడా పెరిగిన కార్గో బీమా రేట్లతో ఎర్ర సముద్రం పేరు చెబితేనే వణికిపోతున్నారు. యూరపు, ఆసియా, ఆస్ట్రేలియాల మధ్య సూయజ్ కెనాల్, ఎర్ర సముద్రం ద్వారా ప్రయాణం దగ్గరి దారి అని ప్రపంచానికి తెలుసు. ఇలా కాకుండా మరో రూటులో ప్రయాణం మరింతగా ఖర్చులు పెంచుతుంది. ప్రపంచ వాణిజ్యంలో 15 శాతం నౌకాయానం ఎర్ర సముద్రం ద్వారానే జరుగుతుందంటే ఈ దారి ప్రాముఖ్యత ఏమిటో అర్థమవుతుంది. గడిచిన రెండు రోజులుగా హూతీ తిరుగుబాటుదారులు అమెరికా యుద్ధ నౌకలపై క్షిపణులు, డ్రోన్ల సాయంతో చేస్తున్న దాడులకు అమెరికా దళాలు ఎదురు దాడి చేసి డ్రోన్లను, క్షిపణులను ధ్వంసం చేశాయి. ఎంఎస్‌సి స్కై అనే వాణిజ్య నౌకపై కూడా హూతీలు భీకర దాడులు చేయడంతో సముద్రం మరింతగా ఎరుపెక్కింది. ఆ నౌక సిబ్బంది సాయం కోరడంతో భారత నౌకాదళానికి చెందిన ఐఎన్ఎస్ కోల్‌కతా ఎర్ర సముద్రానికి యుద్ధ ప్రాతిపదికగా చేరుకొని నౌకలోని 23మంది సిబ్బందిని కాపాడారు. ఇలాంటి సంఘటనలు అక్కడ నిత్యకృత్యంగా మారాయి. హూతీల దాడుల కారణమో మరేమిటో తెలియదు గాని ఎర్ర సముద్రం అడుగున నిర్మించిన మూడు డేటా కేబుల్స్ తెగిపోయి అంతర్జాతీయంగా 25శాతం డేటా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడినట్లు టెలికం సంస్థలు ప్రకటించాయి. ప్రపంచంలోని దిగ్గజ సంస్థలైన అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా వంటి కంపెనీలు లక్షల కోట్లతో ఈ కేబుల్స్‌ను నిర్మించాయి. ప్రపంచ కమ్యూనికేషన్‌కు కీలకమైన ఇంటర్‌నెట్‌కు ఈ కేబుల్సే కీలకం. ఇటీవలి కాలంలో ఇంటర్‌నెట్ అంతరాయాలకు కేబుల్స్ తెగిపోవడం కూడా ఒక కారణంగా టెలికాం సంస్థలు చెబుతున్నాయి. హూతీల దాడుల ప్రభావం ఇలా బహుముఖంగా వుండడం కూడా ప్రపంచాన్ని కలవరపరిచే అంశంగా చెప్పవచ్చు. ఇప్పటికే హూతీల దాడుల వల్ల ఒక ట్రిలియన్ డాలర్ల వాణిజ్యం దెబ్బ తిన్నదని అంచనా. దాడుల భయంతో కార్గో ఇన్సూరెన్స్‌ను కూడా కంపెనీలు 0.6 నుంచి 2 శాతానికి పెంచాయి. దీనివల్ల షిప్పింగ్ ఛార్జీలు కూడా 100 నుంచి 150 శాతం పెరిగాయి. ఎగుమతులు, దిగుమతుల వ్యయం పెరగడంతో అనేక దేశాల్లో నిత్యావసర వస్తువులతో పాటు వివిధ రంగాల వినియోగ వస్తువులు కూడా పెరుగుతున్నాయి. ఆర్థిక మాంద్యంతో ఉపాధి పోవడం, సరకుల ధరలు పెరగడంతో అన్ని వర్గాలకు జీవన వ్యయం భారంగా మారుతున్నది. యుద్ధాలను నివారించే ఐక్యరాజ్య సమితి వంటి సంస్థలు ఎర్ర సముద్రం సంక్షోభానికి తాత్కాలిక పరిష్కారాలు కనుగొనే బదులు అసలు మూలాన్ని గుర్తించి ఆ దిశగా శాశ్వత పరిష్కార ఆలోచించకుంటే అన్ని దేశాలకు ముమ్ముందు ఆర్థిక గండాలే.

# చివరి ఎన్నికలంటూ సెంటిమెంట్ అస్త్రం

విజయవాడ, మార్చి 13, రాష్ట్రంలో మరోసారి అధికారంలోకి రావాలన్న లక్ష్యంతో అధికార వైసిపి అడుగులు వేస్తోంది. వై నాట్ 175 అంటూ సీఎం జగన్ మోహన్ రెడ్డి వార్ డిక్లేర్ చేస్తే.. వై నాట్ పులివెందుల అంటూ తెలుగుదేశం పార్టీ జనసేన కూడా యుద్ధానికి సిద్ధం అంటోంది. ఈ నేపథ్యంలో వైసీపీ నేతలు గేర్పే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. రానున్న ఎన్నికలు ప్రతిష్టాత్మకం కావడంతో వైసిపి ముఖ్య నేతలు అస్త్ర, శస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఒకవైపు ఎన్నికల వ్యూహాలను రచించుకుంటూనే.. మరోవైపు సెంటిమెంట్ పండించే ప్రయత్నం చేస్తున్నారు వైసీపీ నేతలు. గత కొన్నాళ్ల నుంచి రాజకీయంగా కీలక పదవులను అనుభవించిన ఎంతోమంది నేతలు.. వచ్చే ఎన్నికల్లో విజయం కోసం సెంటిమెంట్ పండించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ జాబితాలో వైసీపీకి చెందిన సీనియర్ నేతలు ఉండడం గమనార్హం. వైసీపీలో సీనియర్ నేతలుగా చలామణి అవుతున్న పలువురు రానున్న ఎన్నికలు నేపథ్యంలో సెంటిమెంట్ పండించే ప్రయత్నం చేస్తున్నారు. ఇవే తమ చివరి ఎన్నికలు అంటూ ఓట్లు పొందే ప్రయత్నం చేస్తున్నారు. చివరి ఎన్నికలు అని చెబుతున్న వారిలో సీనియర్ నేతలు ఉండడం గమనార్హం. ఈ జాబితాలో సీనియర్ మంత్రులుగా కొనసాగుతున్న బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, ఫైర్ బ్రాండ్ గా పేరుగాంచిన కొడాలి నాని ఉన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ నేతలు తమ రాజకీయ భవిష్యత్తుపై వ్యాఖ్యలు చేస్తుండడం ఆసక్తిని కలిగిస్తోంది. శ్రీకాకుళం జిల్లాలో సీనియర్ నేతగా ఉన్న మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆదివారం కళింగ కోమట్లతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు రానున్న ఎన్నికలే చివరివని, మరోసారి అవకాశాన్ని కల్పించాలని కోరారు. ఈ ఎన్నికల్లోనే తాను రిటైర్ కావాలని భావించాలని, జగన్, తన కుమారుడి ఒత్తిడితోనే పోటీలోకి మళ్ళీ దిగుతున్నట్లు పేర్కొన్న ధర్మాన.. వచ్చే ఎన్నికల నాటికి తాను రాజకీయాల్లో ఉండనని స్పష్టం చేశారు. పార్టీ కష్ట కాలంలో వదిలేసాను అన్న అపవాదు తనపై రాకూడదు అన్న ఉద్దేశంతోనే పోటీ చేస్తున్నట్లు వివరించారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో వైశ్యుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశానని, చివరిసారిగా తనకు మరొక అవకాశాన్ని ఇవ్వాలని ఈ సందర్భంగా ధర్మాన విజ్ఞప్తి చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాజకీయాల్లో కొనసాగడం పై ధర్మాన చేసిన ఈ వ్యాఖ్యలు ఆసక్తిని రేపాయి. వైసీపీలో సీనియర్ నేతగా ఉన్న మంత్రి బొత్స సత్యనారాయణ కూడా ఇదే తరహాలో మాట్లాడడం గమనార్హం. సోమవారం సాయంత్రం విశాఖలో మీడియాతో మాట్లాడిన మంత్రి బొత్స.. తనకు రానున్న ఎన్నికలే చివరివని స్పష్టం చేశారు. 2024 ఎన్నికల తర్వాత ప్రత్యక్ష రాజకీయాల నుంచి వైదొలగం ఉన్నట్లు బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. ఓటమి భయం ఉన్నవారే తరచూ నియోజకవర్గాలు మారుతారు అంటూ గంటాపై సెటైర్లు విసిరిన మంత్రి బొత్స.. 2029 ఎన్నికల నాటికి మాత్రం పోటీలో ఉండబోనని స్పష్టం చేశారు. వయసు పైబడుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఫైర్ బ్రాండ్ నేతగా పేరుగాంచిన కొడాలి నాని కూడా ఇదే వ్యాఖ్యలు చేశారు. గడిచిన నాలుగు ఎన్నికల్లో విజయాలు సాధిస్తూ వస్తున్న కొడాలి నాని.. వచ్చే ఎన్నికల్లోను విజయమే లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ప్రస్తుతం తనకు 53 ఏళ్లు వచ్చాయని, 2029 నాటికి 58 ఏళ్లు వస్తాయన్నారు. 58 ఏళ్ల వయసులో పోటీ చేయలేమని, ఈ ఎన్నికల తనకి చివరవని స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా వైసీపీ నేతలు చేస్తున్న తాజా వ్యాఖ్యలు.. రాజకీయంగా సెంటిమెంట్ రగిలించేందుకే చేస్తున్నారా, లేక నిజంగానే ఎన్నికల బరిలో నుంచి తప్పించుకునే ఉద్దేశంతోనే అంటున్నారా అన్నది ఆ నేతలకే తెలియాల్సి ఉంది. వైసిపి ముఖ్య నేతలు ఈ తరహా ప్రకటనలు పట్ల టిడిపి, జనసేన నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఓటమి భయంతోనే వైసీపీ నేతలు ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారంటూ ఆరోపణలు గుప్పిస్తున్నారు. రలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఒంగోలు నియోజకవర్గం నుంచే పోటీచేస్తున్నానని మాజీమంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ ఎన్నికలే తనకు చివరివన్నారు.. ఆ తర్వాత తన కుమారుడు పోటీ చేస్తారన్నారు. నగరంలోని పేదలకు ఇంటిస్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యాయి. దీంతో ఆయన ఒంగోలు వచ్చిన బాలినేనికి వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. ఒంగోలు నియోజకవర్గ పరిధిలో పేదలందరికీ పట్టాలు ఇచ్చాక ఒంగోలు నుంచి పోటీచేస్తానని లేకపోతే చేయబోనని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. నగర పాలక సంస్థ పరిధిలో వెంగముక్కలపాలెం, ఎన్.అగ్రహారం ప్రాంతాల్లో రైతుల నుంచి భూసేకరణ చేస్తున్నట్లు చెప్పారు బాలినేని. అందుకోసం గతంలో రూ.30కోట్లు ఇవ్వగా.. ప్రస్తుతం రూ.180 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. వచ్చే నెల 10వ తేదీలోపు 25వేల మంది పేదలకు సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు. గతంలో ఒంగోలు నుంచి ఎంపీగా మాగుంట, ఎమ్మెల్యేగా తాను పోటీచేస్తానని చెప్పానని.. మాగుంట సీటు విషయంలో చర్చలు కొనసాగుతున్నాయన్నారు.

# ఏ పార్టీ అయినా బలిజలకే ప్రాధాన్యం

తిరుపతి, మార్చి 13, ఆధ్యాత్మిక నగరం తిరుపతి బలిజలకు సెంటిమెంట్‌గా మారింది. పొత్తుల చిక్కుతో తిరుపతి టికెట్ ఎవరికన్న దానిపై అయోమయం నెలకొంది. వైసీపీ ఇప్పటికే రెడ్డి సామాజిక వర్గానికి చెందిన తిరుపతి డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ కు టికెట్ కేటాయించగా, ప్రత్యర్థిగా బలిజ సామాజిక వర్గం నుంచి అభ్యర్థి ఉండాలన్న డిమాండ్‌ను ఆ సామాజిక వర్గం బలంగా వినిపించే ప్రయత్నం చేస్తోంది. బలిజ సామాజిక వర్గం ప్రభావితం చూపే తిరుపతి అసెంబ్లీలో పట్టు సాధించాలని బలిజ సామాజిక వర్గం ప్రయత్నిస్తుంది. రాయలసీమలో అత్యంత ప్రాధాన్యత ఉన్న తిరుపతి లాంటి కేంద్రంలో బలిజ సామాజిక వర్గం తమ రాజకీయ ఆధిపత్యం ఉండాలని కోరుకుంటోంది. 2009 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజారాజ్యం ఆవిర్భావం తిరుపతి వేదిక జరగా ఆ పార్టీ అధ్యక్షుడిగా చిరంజీవికి తిరుపతి రాజకీయ బిక్ష పెట్టింది. బలిజ సామాజిక వర్గం చిరంజీవిని సొంతం చేసుకుంది. ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో బలిజ సామాజిక వర్గం నేత పట్టు సాధించలేకపోగా 2014 ఎన్నికల్లో తిరిగి బలిజ సామాజిక వర్గానికి తిరుపతి ఎమ్మెల్యే పీఠం దక్కింది. ఆ తర్వాత జరిగిన పరిణామాలుతో బలిజలకు తిరుపతిలో ప్రాధాన్యత తగ్గిందన్న అభిప్రాయం చర్చగా మారింది. ఈ నేపథ్యంలో బలిజలకు 2024 సార్వత్రిక ఎన్నికలు అత్యంత కీలకంగా మారాయి. 40 వేలకు పైగా ఓటర్లు ఉన్న తిరుపతి నుంచి పోటీ తీసేందుకు బలిజ సామాజిక వర్గంలో పోటీ తీవ్రంగానే ఉంది. టిడిపి అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఆ పార్టీ ఇన్చార్జిగా ఉన్న సుగుణమ్మతో పాటు అర డజను మంది ఆశావాహులు బరిలో నిలిచారు. టిడిపి నుంచి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, కోడూరు బాలసుబ్రమణ్యం, ఊకా విజయ్ కుమార్, జెబీ శ్రీనివాస్ తో పాటు పలువురు టికెట్ ను ఆశిస్తున్నారు. అయితే పొత్తులో భాగంగా తిరుపతి లో పోటీకి టిడిపికి ఛాన్స్ ఉండదన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. జనసేన బరిలో ఉంటే ఆ పార్టీ నుంచి టికెట్‌ను ఆశిస్తున్న వారిలో తిరుపతి జనసేన ఇన్చార్జ్ కిరణ్ రాయల్, చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్ పోటీ పడుతున్నారు. తిరుపతిలో వైసీపీ సర్కార్ విధానాలకు వ్యతిరేకంగా జనసేన ఇన్‌చార్జిగా కిరణ్ రాయల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటమే సాగుతోంది. గత 5 ఏళ్లుగా పార్టీ కోసం పనిచేస్తున్న తనకే అవకాశం దక్కుతుందన్న ఆశతో కిరణ్ రాయల్ టికెట్ కోసం ప్రయత్నిస్తుండగా

జనసేన హై కమాండ్ ఆర్థికంగా బలమైన నేత కోసం ప్రయత్నిస్తోంది. పక్కా జిల్లా బలిజల కోసం పావులు కలుపుతోంది. ఇందులో భాగంగానే వైసీపీకి రాజీనామా చేసిన చిత్తూరు ఎమ్మెల్యే అరణి శ్రీనివాసుల పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. మరో ఒకరిద్దరి పేర్లను కూడా జనసేన పరిశీలిస్తుండడంతో తిరుపతిలోని స్థానిక బలిజలు ఏకమవుతున్నారు. టిడిపి నుంచైనా లేదంటే జనసేన నుంచైనా బరిలో ఉండాల్సింది బలిజలేనని, ఆ ఛాన్స్ స్థానిక బలిజలకే దక్కాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలోనే బలిజ సేన ఆధ్వర్యంలో మన బలిజ మన తిరుపతి పేరుతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించ బోతున్నారు. ఎన్నికల్లోను ఏ పార్టీ అయినా స్థానిక బలిజలకే ఛాన్స్ ఇవ్వాలన్న డిమాండ్ బలిజ సంఘం నేతలు వినిపిస్తుండగా మరోవైపు టిడిపి జనసేన లోని బలిజ సంఘం నేతలకు ఆయా పార్టీల హై కమాండ్ నుంచి ఇప్పటికే పిలుపు వచ్చింది. స్థానిక బలిజలకే టికెట్ కేటాయించాలన్న డిమాండ్ ను పరిగణలోకి తీసుకుంటున్న టిడిపి, జనసేన అధిష్ఠానం స్థానిక నేతలతో భేటీకి అవకాశం ఇవ్వడం చర్చగా మారింది. తిరుపతి బలిజల డిమాండ్ మేరకే స్థానికులకు తిరుపతి టికెట్ దక్కుతుందా లేదంటే బలమైన బలిజ సామాజిక వర్గం అభ్యర్థి కోసం వేట కొనసాగిస్తున్న పార్టీలు ఇతర ప్రాంతాల వారికి అవకాశం కల్పిస్తారా అన్నది వేచి చూడాల్సి ఉంది..!

# రాపాక... యూ టర్న్...



కాకినాడ, మార్చి 13, గత ఎన్నికల్లో జనసేన నుంచి గెలిచిన ఒకే ఒక ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్. కనీసం పవన్ పై కృతజ్ఞతా భావం చూపకుండా వైసిపిలోకి ఫిరాయించారు. గత ఐదేళ్లుగా వైసీపీ ఎమ్మెల్యే గానే చలామణి అయ్యారు. కనీసం జనసేన బీఫారంపై గెలిచానని కూడా ఆయనకు గుర్తులేదు. తన అధినేత పవన్ కాదు జగన్ అన్నట్టు ప్రవర్తించారు. జగన్ పై ప్రత్యేకతలు విమర్శిస్తే.. సొంత పార్టీ ఎమ్మెల్యేల కంటే వరప్రసాద్ ఎదుర్కొనేవారు. అయితే ఇప్పుడు ఎన్నికలు సమీపించేసరికి జగన్ రాపాకను సైడ్ చేశారు. రాజోలు అసెంబ్లీ టికెట్ ఇవ్వలేదు. అమలాపురం ఎంపీగా పోటీ చేయాలని సూచించారు. దీంతో అయిష్టత గానే మొగ్గు చూపారు రాపాక. రోజులు గడుస్తున్న కొలది నాకు అమలాపురం టికెట్ వద్దు.. రాజోలే ముద్దు అంటూ తేల్చి చెబుతున్నారు. నాకు గానీ అసెంబ్లీ టిక్కెట్ ఇవ్వకుంటే రాజోలు నియోజకవర్గం లో వైసీపీ ఓడినట్టేనని తేల్చి చెబుతుండడంతో వైసిపి అధినేత జగన్ మైండ్ బ్లాక్ అవుతోంది. గత ఎన్నికల్లో జనసేన 135కు పైగా స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టింది. పవన్ అయితే రెండు చోట్ల పోటీ చేశారు. కానీ రెండు చోట్ల ఓడిపోయారు. ఇలా అధినేత ఓడిపోయినా రాజోలు నుంచి రాపాక వరప్రసాద్ గెలుపొందారు. అయితే పార్టీకి ఒకే ఒక ఎమ్మెల్యేగా గుర్తింపు పొందినా..దానిని కూడా వదులుకున్నారు రాపాక. ఎన్నికల అనంతరం ఆరు నెలలకే వైసీపీ గూటికి చేరారు. తనను గెలిపించిన జనసైనికులను విడిచిపెట్టారు. తనకు వైసీపీలో గుర్తింపు ఉందని భావించారు. అటు జగన్ సైతం రాపాక వరప్రసాద్ ను ప్రోత్సహించారు. దీంతో తనకు ఎన్నికల్లో తిరుగు లేదని.. మరోసారి ఎమ్మెల్యేగా గెలుస్తానని రాపాక ధీమా వ్యక్తం చేశారు. అయితే ఆయన ఒకటి తెలిస్తే.. జగన్ మరోలా తలిచారు. రాజోలు టిక్కెట్ ఇవ్వనని తేల్చేశారు. అమలాపురం ఎంపీగా వెళ్లాలని సూచించారు. తొలుత అదో గౌరవం గా భావించిన రాపాక ఇప్పుడు అసలు విషయాన్ని గ్రహించారు. అమలాపురం ఎంపీ స్థానం నుంచి పోటీ చేస్తే ఓటమి ఖాయమన్న సంకేతాలు గుర్తించారు. అందుకే రాజోలు అసెంబ్లీ టికెట్ కోసం పరితపిస్తున్నారు. తాజాగా వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో రాపాక వరప్రసాద్ నాయకత్వంపై తిరుగుబాటు చేశారు. 2014,2019 ఎన్నికల్లో రాజోలు నుంచి వైసీపీ అభ్యర్థి ఓడిపోయిన విషయాన్ని గ్రహించారు. తనకు కాకుండా వేరే ఎవరికైనా సీటు ఇస్తే మరోసారి వైసిపి ఓడిపోవడం ఖాయం అని తేల్చి చెప్పారు. దీంతో ఇది వైసీపీలో చర్చనీయాంశంగా మారింది. అదును చూసి రాపాక దెబ్బ కొట్టారని కామెంట్స్ వినిపిస్తున్నాయి. రాపాక వరప్రసాద్ ధిక్కారస్వరం వినిపించినట్టేనని తెలుస్తోంది. ఆయన ఎంపీగా పోటీ చేయడం లేదని ఖాయం అయ్యింది. ఇటీవల టిడిపి టికెట్ నిరాకరించడంతో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు వైసీపీలో చేరారు. ఇలా ఆయన చేరారో లేదో రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ టికెట్ ను ఆయనకు కేటాయించారు. ఇది రాపాక వరప్రసాద్ కు మింగుడు పడలేదు. జనసేన ఏకైక ఎమ్మెల్యేగా ఉన్న తాను నాయకత్వాన్ని విభేదించి వైసిపి గూటికి చేరుకుంటే ఇలా పక్కన పెడతారా? ఎంపీగా పోటీ చేయమంటారా? టిడిపి నుంచి వచ్చిన వ్యక్తికి టికెట్ ఇస్తారా? అంటూ రాపాక వరప్రసాద్ చిందులు వేసినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని రాపాక వరప్రసాద్ చక్కగా వినియోగించుకున్నారు. ఏకంగా నాయకత్వానికి అల్టిమేట్ ఇచ్చారు. గొల్లపల్లి సూర్యారావు పోటీ చేస్తే ఓటమి ఖాయమని తేల్చేశారు. దీంతో వరప్రసాద్అమలాపురం ఎంపీగా పోటీ చేయనట్టే. ఆయనపై వైసీపీ హై కమాండ్ చర్యలు తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## ఇందిరమ్మ ఇళ్లకు నాలుగు దశల్లో ఆర్థికసాయం..

హైదరాబాద్, మార్చి 13, (న్యూస్ పల్స్)ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం దూకుడు పెంచింది. అధికారం లోకి వచ్చిన రెండు మూడు నెలల్లోనే పలు కీలక పథకాలు అమలు చేసి.. చెప్పిందే చేస్తాం అని నిరూపించుకుంటున్నారు రేవంత్ రెడ్డి అండ్ టీమ్. ఇప్పటికే ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంచింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించింది. ఇటీవల 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోంది. రూ.500లకే సిలిండర్ స్కీం ప్రారంభించింది. తాజాగా మార్చి 11న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది రేవంత్ సర్కార్. ఈ నేపథ్యంలో ఈ పథకానికి అర్హులు ఎవరు, ఎలా ఎంపిక చేస్తారు అనే గైడ్‌లైన్స్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. అవేంటో తెలుసుకుందాం. పేదలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని రేవంత్ సర్కార్ చెబుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని ప్రకటించింది. ఈ క్రమంలోనే గ్యారంటీల అమలుపై దృష్టిపెట్టింది. ఇందుకోసం అభయహస్తం పేరుతో అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. తర్వాత ఒక్కో పథకం అమలుకు శ్రీకారం చుడుతోంది. అభయహస్తం దరఖాస్తుల ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తోంది.

# ప్రచార రథంలో రెండు బాక్సులు

నెల్లూరు, మార్చి 13,ఏపీలో టీడీపీ, జనసేనతో పొత్తు ఖరారు కావటంతో ఏపీ బీజేపీ ఎన్నికల మూడ్‌లోకి వచ్చేసింది. ఇప్పటి వరకూ పొత్తులు ఉంటాయా, లేదా ఒంటరి పోరా అనే సందేహంలో కొట్టుమిట్టాడిన ఏపీ బీజేపీ నేతలు.. ఇక విజయమే లక్ష్యంగా కార్యాచరణ ప్రారంభించేందుకు రెడీ అయ్యారు. ఓ వైపు కూటమిలోని ఇతర పార్టీలను సమన్వయం చేసుకుంటూనే తమదైన గుర్తింపు సంపాదించుకునే ప్రయత్నాల్లో పడ్డారు. ఈ క్రమంలోనే ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి బీజేపీ ప్రచార రథాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పురంధేశ్వరి మ్యానిఫెస్టో రూపకల్పన కోసం బీజేపీ చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. మ్యానిఫెస్టో తయారీలో ప్రజలను భాగస్వామ్యం చేయనున్నట్లు దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. ప్రచార రథాల్లో ప్రజల అభిప్రాయ సేకరణ పత్రాలను బాక్స్‌లో ఉంచుతామని పురంధేశ్వరి తెలిపారు. “ప్రచార రథాలలో రెండు బాక్సులు ఉంటాయి. ఒక బాక్సులో కేంద్రంనుంచి మీరేమి ఆశిస్తున్నారో అభిప్రాయాలు సేకరిస్తాం. మరో బాక్సులో రాష్ట్రం కోసం ఏం కావాలో అభిప్రాయాలు సేకరిస్తాం. కోటిమంది నుంచి అభిప్రాయాలు సేకరించడమే లక్ష్యం. ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని మ్యానిఫెస్టోలో చేరుస్తాం” అని పురంధేశ్వరి వివరించారు. జాతీయస్థాయి మేనిఫెస్టో, అదేవిధంగా రాష్ట్రస్థాయికి విడివిడిగా ప్రజల అభిప్రాయాలను స్వీకరిస్తామన్న పురంధేశ్వరి.. ఏపీవ్యాప్తంగా 45వేల కుటుంబాల నుంచి అభిప్రాయాలను సేకరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇదే సమయంలో టీడీపీతో పొత్తుపైనా పురంధేశ్వరి కీలక వ్యాఖ్యలు చేశారు. టీడీపీతో పొత్తు ఖరారైందనీ, ఎన్నిసీట్లు, ఎక్కడనుంచి పోటీ అనేది రెండు రోజుల్లో తేలిపోతుందని చెప్పారు. దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసమే పొత్తులన్న పురంధేశ్వరి.. వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. అంతటి రాముడే ఉడత సాయం తీసుకున్నారన్న పురంధేశ్వరి.. రాముడు అంతటి వాడు సహకారం తీసుకోగా, బీజేపీ తీసుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అధిష్టానం తీసుకునే ఏ నిర్ణయానికైనా అందరూ కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.

## పీలేరులో మూడోసారి విజయం ఎవరిది

తిరుపతి, మార్చి 13, నియోజకవర్గానికి రాజకీయాల్లో ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ నియోజకవర్గంలో ప్రశాంత రాజకీయం జరుగుతుందని అన్ని పార్టీల నాయకులు చెప్పే మాట. ఈ నేపథ్యంలో రెండు పార్టీలకు చెందిన నాయకులు ఏ పార్టీ వైపు మగ్గు చూపుతారో వేచి చూడాలి ఉంది. ఒక నాయకుడు మూడోసారి విజయం సాధించాలని చూస్తుంటే... మరో నాయకుడు మూడోసారి అయిన విజేతగా నిలవాలని ఉన్నారు. పీలేరు నియోజకవర్గం 1965లో ఏర్పడింది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉండగా ప్రస్తుతం అన్నమయ్య జిల్లాకు విభజనలో వెళ్లింది. పీలేరు శాసన సభ నియోజకవర్గం రాజంపేట లోక్ సభ పరిధిలోకి వస్తుంది. ఇందులో పీలేరు, వాల్మీకిపురం (వాయల్పాడు), గుర్రంకొండ, కలికిరి, కలకడ, కంభంవారిపల్లి మండలాలు ఉన్నాయి. ప్రస్తుతం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి. రాష్ట్ర విభజనకు ముందు ప్రజారాజ్యం పార్టీ తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం జరిగిన 2014 ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీ చేశారు మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సోదరుడు కిషోర్ కుమార్ రెడ్డిపై గెలుపొందారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో అదే ప్రత్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పై రెండోసారి విజయం సాధించారు. రాబోయే ఎన్నికల్లో ఇప్పటి వరకు వైసీపీ అభ్యర్థి ప్రకటన చేయలేదు. ఆయన తరువాత ఆ స్థాయి నాయకులు లేరని.. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సన్నిహితుడని.. తప్పకుండా ఆయనకే సీటు ఇస్తారని అంటున్నారు. ఆయనకే సీటు ఇస్తే మూడోసారి ఎమ్మెల్యే అవుతారా.. వాల్మీకిపురంలో సాయిబాబా ఆలయం నిర్మించిన ఎమ్మెల్యే... ట్రస్ట్ తరపున నిత్య అన్నదానం, వైద్య శిబిరాలు వంటి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తారని ప్రచారం ఉంది. గత 4 ఏళ్లుగా గ్రామస్థాయిలో ఆయన పేరు చెప్పి అనుచరులు కబ్జాలు చేశారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. సుమారు వెయ్యి కోట్ల మేర ప్రభుత్వ భూముల అమ్మకాలు జరిగాయని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అధికారం ఉందని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా తీరుపై ప్రజలు అసహనం ఉందని అంటున్నారు. పీలేరు నియోజకవర్గంలో నల్లారి కుటుంబ అంటే తెలియని వారు ఉండరు. ప్రజలు అందరిని పేరు పెట్టి పిలిచి మరీ మాట్లాడే చనువుగా ఉంటారని అంటారు. వీరి కుటుంబం రాజకీయాల్లో చెరగని ముద్ర వేసింది. అయితే 2014 ఎన్నికల్లో కిరణ్ కుమార్ రెడ్డి సొంతంగా పార్టీ పెట్టి ఓటమి పాలయ్యారు. ఆ ఎన్నికల్లో పీలేరు నుంచి కిషోర్ కుమార్ రెడ్డి ఓడిపోయారు. తరువాత టీడీపీలో చేరిన అదే పరిస్థితి ఎదురైంది. అయినప్పటికీ రాజకీయాల్లో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉన్నారు. మూడోసారి అయిన విజయం సాధించాలనే పట్టుదలతో ఉన్నారు.

# విపక్షాలకు ఇబ్బందులు తప్పవా



విజయవాడ, మార్చి 13, తెలుగుదేశం పార్టీతో బిజెపి పొత్తు కుదిరే పని కాదని విశ్లేషణలు వచ్చాయి. అసలు బిజెపి టిడిపి రూట్లోకి రాదని కూడా వైసిపి అనుకూల వర్గాలు చెప్పుకొచ్చాయి. ఒకవేళ పొత్తు కుదిరినా బిజెపిఎక్కువ సీట్లు కోరుతుందని.. పవర్ షేరింగ్ సైతం అడుగుతుందని.. తనకు కాకున్నా పవన్ అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తుందని వైసిపి అనుకూల మీడియా విశ్లేషించింది. అసలు టిడిపిని కలుపుకెళ్లేందుకు బిజెపి అగ్ర నేతలు ఇష్టపడడం లేదని కూడా తేల్చి చెప్పింది. వైసీపీ అంటేనే బిజెపికి అపార గౌరవం అని.. టిడిపికి డోర్స్ క్లోజ్ అయినట్టేనని రకరకాల ప్రచారం జరిగింది. వీటన్నింటిని తెరదించుతూ బిజెపి తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకుంది. పది అసెంబ్లీ సీట్లు, ఆరు పార్లమెంట్ స్థానాలతో సరిపెట్టుకుంది. అయితే ఈ మొత్తం వ్యవహారంలో వైసిపి మాట చెల్లుబాటు కాకుండా పోయింది.ఇప్పటివరకు నేషనల్ మీడియా సంస్థలు ఏపీలో సర్వేలు చేశాయి. మెజారిటీ సర్వేలు వైసీపీకి అనుకూలంగా ఉన్నాయి. కొన్ని సంస్థలు అయితే ఏకపక్షంగా వైసిపి గెలుపొందుతుందని తేల్చి చెప్పాయి. అయినా సరే బీజేపీ టిడిపి పొత్తుకు ఒప్పుకుందంటే సాహసం అనే చెప్పాలి. పైగా అన్ని విధాలా సహకారం అందించే జగన్ రూపంలో వైసిపి ఉంది. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ ఏకపక్షంగా పార్లమెంట్ స్థానాలను గెలిచే ఛాన్స్ ఉంది. అయినా సరే బిజెపి పెద్దలు వైసీపీని పట్టించుకోకుండా టిడిపి తో పొత్తు పెట్టుకోవడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.సర్వే సంస్థలు తప్పుడు నివేదికలైనా ఇచ్చి ఉండాలి.లేకుంటేబిజెపి అగ్ర నేతలు సొంతంగా సర్వే చేయించి ఉండాలి.ఈ రెండింటిలో ఏదో ఒకటి జరిగి ఉండాలి.ఒక జాతీయస్థాయిలో మూడోసారి అధికారంలోకి రావాలనుకుంటున్న బిజెపి.. గెలవాలనుకుంటున్న పార్టీతోనే కలుస్తుంది కానీ.. ఓడిపోయే పార్టీతో చేయి కలిపే ఛాన్స్ లేదు.వాస్తవానికి ఏపీలో పరిస్థితులపై బీజేపీకి స్పష్టమైన అవగాహన ఉంది.బిజెపి అగ్రనేతలు రాష్ట్రంలో ఉన్న రాజకీయ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. కొన్ని జాతీయ మీడియాలు చేసిన సర్వేలను వారు పరిగణలోకి తీసుకోలేదని తెలుస్తోంది. కేంద్రానికి సైతం కొన్ని నిఘా సంస్థలు ఉంటాయి. వాటిపైన కేంద్రం ఆధారపడుతుంది.వాటి నివేదికల ఆధారంగానే కేంద్రం పొత్తులపై ఒక నిర్ణయం తీసుకుంటుందన్న అభిప్రాయం ఉంది.ఏపీలో విపక్షాలకు ఇబ్బందికర పరిస్థితులు ఉంటే ఈపాటికే నిఘా సంస్థలు హెచ్చరించి ఉండేవి కదా? కానీ బిజెపి విపక్షాలతో కలవడం ఏమిటి? తనకు అన్ని విధాలా సహకరిస్తున్న జగన్ ఉండగా.. గత ఎన్నికలకు ముందు దారుణంగా దెబ్బతీసిన చంద్రబాబును నమ్మడం ఏంటి? ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ఆ మూడు పార్టీల మధ్య పొత్తు సవ్యంగా ముందుకు సాగుతోంది. సీట్ల సర్దుబాటు సైతం ఒక కొలిక్కి వస్తోంది. మొత్తానికైతే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఏపీ విషయంలో తీసుకున్న నిర్ణయం సైతం హాట్ టాపిక్ గా మారుతోంది. ఏపీలో గెలుపోటములను పరిగణలోకి తీసుకునే బిజెపి నిర్ణయం తీసుకొని ఉంటుందన్న అభిప్రాయం సర్వత్రా వినిపిస్తోంది.

## బీజేపీ బలం చూపేనా

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో బీజేపీ బలం ఎంత అంటే, పొరుగున ఉన్న తెలంగాణతో పోలిస్తే తక్కువే అన్నది మాత్రం నిర్వివాదంశం. ఏపీలో బీజేపీకి సైద్ధాంతికంగా బలమైన మద్దతుదారులు ఉన్నా, రాజకీయాల్లో సొంతంగా అభ్యర్థులను గెలిపించుకునే స్థాయిలో మాత్రం లేదు. అందుకే కనీసం కార్పొరేటర్లుగా కూడా బీజేపీ అభ్యర్థులు పోటీ చేసి గెలిచే పరిస్థితులు లేవనే విమర్శ ఎదుర్కోవాల్సి వచ్చేది.బీజేపీ ఆవిర్భావం నుంచి నలభై ఏళ్లలో దేశంలో 2 పార్లమెంటు స్థానాల నుంచి సొంతంగా దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థాయికి ఎదిగినా ఏపీలో మాత్రం ఆ పార్టీ ఎందుకు ఎదగలేక పోయిందనే చర్చ పలు మార్లు చర్చకు వచ్చింది.ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ నీడలో ఉండిపోవడం వల్లే ఏపీలో బీజేపీ ఎదగలేదనే విమర్శ ఉంది. 2018లో బీజేపీతో టీడీపీ తెగదెంపులు చేసుకున్నా తర్వాత మళ్లీ ఆ పార్టీతో జట్టు కట్టేది లేదని బీజేపీ ప్రకటించింది. అయితే అనూహ్యంగా 2024 నాటికి ఆ రెండు పార్టీలు మళ్లీ జట్టు కట్టాయి.2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు 117 స్థానాల్లో పోటీ చేశారు. పోటీ చేసిన ప్రతిచోట డిపాజిట్లు కోల్పోయారు. రాష్ట్రంలో పోలైన ఓట్లలో బీజేపీకి కేవలం 0.85శాతం ఓట్లు మాత్రమే దక్కాయి. 2019లో వామపక్షాలతో కలిసి పోటీ చేసిన జనసేనకు 7శాతం లోపు ఓట్లు వచ్చాయి.ఏపీల సొంతంగా ఎదగడానికి ఐదేళ్లలో బీజేపీ రకరకాల ప్రయత్నాలు చేసింది. ఏపీలో కమ్మ సామాజిక వర్గం టీడీపీకి, రెడ్లు వైసీపీ వైపు ఉండటంతో మూడో బలమైన సామాజిక వర్గం కాపుల్ని ఆకర్షించేందుకు వారికి రాష్ట్ర బాధ్యతలు అప్పగించింది. మొదట కన్నా లక్ష్మీనారాయణ, తర్వాత సోము వీర్రాజులకు బాధ్యతలు అప్పగించారు. ఐదేళ్ల తర్వాత అనూహ్యంగా దగ్గుబాటి పురందేశ్వరికి అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు.ఏపీ బీజేపీలో సిద్ధాంతపరంగా ఆర్ఎస్ఎస్ అనుకూల బీజేపీ వర్గంతో పాటు టీడీపీ అనుకూల వర్గం ఒకటి, వైసీపీ అనుకూల వర్గం ఇంకోటి ఉన్నాయి. ఈ క్రమంలో 2024 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తే మళ్లీ 2019 ఫలితాలు పునరావృతం అవుతాయనే అవగాహన కూడా బీజేపీ పెద్దలకు ఉంది.అదే సమయంలో టీడీపీతో జత కలిసే విషయంలో కూడా బీజేపీ నేతల్లో బిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఏపీలో అధికారంలో ఉన్న వైఎస్సార్సీపీ ఎన్డీఏలో మిత్రపక్షంగా లేకున్నా మోదీ మాట జవదాటని పార్టీగా నమ్మకాన్ని సంపాదించుకున్నారు. ఇప్పుడు ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమితో కలిసి పోటీ చేయడం ద్వారా బీజేపీ వీలైనన్ని పార్లమెంటు స్థానాలలను దక్కించుకోవాలని భావిస్తోంది.దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బీజేపీ ప్రాతినిధ్యం ఉండాలనే లక్ష్యంతోనే టీడీపీ-జనసేన కూటమితో కలిసి ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమైంది. గెలుపోటములు, సీట్ల సంఖ్యతో సంబంధం లేకుండా ఏపీలో గెలిచే స్థానాలన్నీ తమకే దక్కుతాయనే అంచనాతో బీజేపీ ఉంది. ఆంధ్రప్రదేశ్ నుంచి బీజేపీ సొంతంగా గెలిచే స్థానాలతో పాటు మిగిలిన పార్టీలు గెలిచే స్థానాలు కూడా తమ చెప్పు చేతల్లోనే ఉంటాయనే అంచనా బీజేపీకి ఉంది.

# ఒకేసారి టీడీపీ అభ్యర్థుల ప్రకటన

విజయవాడ, మార్చి 13, టిడిపి అభ్యర్థుల ఎంపికపై చంద్రబాబు ఫోకస్ పెట్టారు. ఒకవైపు భాగస్వామ్య పక్షాలతో సీట్ల సర్దుబాటుపై చర్చలు జరుపుతున్నారు. మరోవైపు సొంత పార్టీ అభ్యర్థుల ఎంపికపై దృష్టి పెట్టారు. జనసేనతో పొత్తు కుదిరిన నేపథ్యంలో ఆ రెండు పార్టీల తొలి జాబితా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ 94 మందితో తొలి జాబితాను ప్రకటించింది. జనసేన, బిజెపికి కేటాయించిన సీట్లు పోను.. మిగతా నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించేందుకు చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. ఈరోజు సాయంత్రానికి ఆ రెండు పార్టీలతో సీట్ల సర్దుబాటు ప్రక్రియ ఒక కొలిక్కి రానుంది. దీంతో రెండు రోజుల్లో రెండో జాబితాను క్లియర్ చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. దీంతో ఆశావహుల్లో ఒక రకమైన టెన్షన్ నెలకొంది.టిడిపి తొలి జాబితాలో చాలామంది సీనియర్లకు టికెట్లు దక్కలేదు.అనూహ్యంగా కొంతమంది జూనియర్లు టికెట్లు దక్కించుకున్నారు.టికెట్లు ప్రకటించని వారిలో పొలిట్ బ్యూరో సభ్యులు సైతం ఉన్నారు. అయితే తొలి జాబితాలో టికెట్లు దక్కని సీనియర్లను పిలిచి చంద్రబాబు బుజ్జగించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణం మీ అందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో చాలామంది సీనియర్లు మెత్తబడ్డారు. ఇప్పుడు రెండో జాబితాలో దాదాపు 50 మంది అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పుడు కూడా వివిధ కారణాలతో టిక్కెట్లు ఇవ్వని వారికి పిలిపించి మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకుగాను సీనియర్లతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేశారు.మరోవైపు ఎంపీ అభ్యర్థులను సైతం ఖరారు చేసేందుకు చంద్రబాబు సిద్ధపడుతున్నారు. రెండో జాబితాలోనే ఎంపీ అభ్యర్థుల ప్రకటనకు కసరత్తు చేస్తున్నారు. పొత్తులో భాగంగా జనసేనకు రెండు, బిజెపికి ఆరు పార్లమెంట్ స్థానాలను కేటాయించిన సంగతి తెలిసిందే. మిగతా 17 నియోజకవర్గాల్లో అభ్యర్థులను చంద్రబాబు ఇప్పటికే పూర్తి చేశారు. ఒంగోలు సిట్టింగ్ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి టిడిపిలో చేరిక ఖాయమైంది. ఒంగోలు సీటును ఆయన కుమారుడు రాఘవరెడ్డికి కేటాయించే ఛాన్స్ కనిపిస్తోంది. అయితే ఎంపీ అభ్యర్థులకు సంబంధించి చాలా చోట్ల ఆశావహులు అధికంగా ఉన్నారు. గుంటూరు లాంటి చోట్ల ఎన్నారైలు సైతం సిద్ధంగా ఉన్నారు. అటు పొత్తుకు కారణమైన బిజెపిలోని ప్రో టిడిపి నేతలు సైతం తమదైన రీతిలో పావులు కదుపుతున్నారు.అన్ని రకాల కసరత్తులు పూర్తిచేసి ఎల్లుండి టిడిపి రెండో జాబితా వెల్లడించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీంతో పోటీ ఉన్న నియోజకవర్గాల్లో ఆశావహులు టెన్షన్ తో గడుపుతున్నారు.

# జూన్ నెల శ్రీవారి దర్శనం, ఆర్జితసేవా టికెట్లు, శ్రీవారి సేవ కోటా విడుదల

తిరుమల,తిరుమల శ్రీవారి భక్తుల సౌకర్యార్థం జూన్ నెలకు సంబంధించి ఆన్లైన్లో విడుదల చేయనున్న దర్శనం, ఆర్జితసేవా టికెట్లు, శ్రీవారి సేవ కోటా వివరాలు ఇలా ఉన్నాయి.

- మార్చి 18వ తేదీ ఉదయం 10 నుండి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల లక్కీడిప్ కోసం నమోదు చేసుకోవచ్చు. మార్చి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు సొమ్ము చెల్లించి టికెట్లు ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది.
- మార్చి 21వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీవారి ఆర్జితసేవలైన కల్యాణోత్సవం, ఊంజల్సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్ల కోటాను విడుదల చేస్తారు.
- జూన్ 19 నుండి 21వ తేదీ వరకు జరుగనున్న జ్యేష్టాభిషేకం ఉత్సవంలో పాల్గొనేందుకు మార్చి 21న ఉదయం 10 గంటలకు భక్తులకు అందుబాటులో ఉంచుతారు.
- మార్చి 21న మధ్యాహ్నం 3 గంటలకు శ్రీవారి వర్చువల్ సేవలైన కల్యాణోత్సవం, ఊంజల్సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్లు, దర్శన టికెట్ల కోటాను విడుదల చేస్తారు.
- మార్చి 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణం టోకెన్లు అందుబాటులో ఉంటాయి.
- మార్చి 23న ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దాతల దర్శనం, గదుల కోటాను విడుదల చేస్తారు.
- మార్చి 23న మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దివ్యాంగుల దర్శనటికెట్ల కోటాను విడుదల చేస్తారు.
- మార్చి 25న ఉదయం 10 గంటలకు రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శన టకెట్లను భక్తులకు అందుబాటులో ఉంచుతారు.
- మార్చి 25న మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలోని గదుల కోటాను విడుదల చేస్తారు.
- మార్చి 27న ఉదయం 11 గంటలకు తిరుమల, తిరుపతిలోని శ్రీవారి సేవ కోటాను, అదేరోజు మధ్యాహ్నం 12 గంటలకు నవనీత సేవ కోటాను, మధ్యాహ్నం 1 గంటలకు పరకామణి సేవ కోటాను ఆన్లైన్లో అందుబాటులో ఉంచుతారు.

# టీడీపీలో చేరికలు

శ్రీకాకుళం,ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా రాజాం నియోజకవర్గంలో వైసిపి కి భారీ షాక్ తగిలింది.మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో రాజాం మండలం అంతకాపల్లి గ్రామానికి చెందిన 150 కుటుంబాలు, బొద్దాం గ్రామానికి చెందిన 80 కుటుంబాలు తెదేపాలో చేరారు.వీరిని సాదరంగా ఆహ్వానించి తెదేపా పార్టీ కండువాలు వేసారు,అనంతరం కోండ్రు మురళీమోహన్ మాట్లాడుతూ సంక్షేమానికి, అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.నియంత సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లి పోయిందని ఆరోపించారు. నియంత సీఎం జగన్ మోహన్ రెడ్డిని సాగనంపడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధం గా ఉన్నారన్నారని కోండ్రు స్పష్టం చేశారు.భారత దేశ చరిత్రలో జగన్ నాలుగు సంవత్సరాలపది నెలల పాలనలో జరిగినంత ద్రోహం, దగా, దారుణాలు బ్రిటీష్ పాలనలో కూడా చోటు చేసుకోలేద ని కోండ్రు ధ్వజమెత్తారు.ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి వెన్నులో వణుకు మొదలైందని అన్నారు.అయిదేళ్ల నరకానికి స్వస్తి పలికేందుకు రాష్ట్రంలోని ప్రజలంతా ఉమ్మడిగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# నెల్లూరులో చేతులు కలిపిన బొల్లినేని, కాకర్ల..

నెల్లూరు, మార్చి 13, ల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం విషయంలో చంద్రబాబు వ్యూహం వర్కవుట్ అయ్యేలా ఉంది. స్థానికంగా వైరి వర్గాలుగా ఉన్న ఇద్దర్ని ఆయన ఒక దగ్గరకు చేర్చారు. పార్టీ గెలుపుకోసం పనిచేయాలని సూచించారు. కేవలం సూచనే కాదు, అందులో ఒకరికి పార్టీలో కీలక పదవి కూడా ఇచ్చారు. ఇంకేముంది ఆయన మెత్తబడ్డారు. టికెట్ తనకు రాకపోయినా పర్లేదంటూ సైలెంట్ అయ్యారు. దీంతో టికెట్ దక్కించుకున్న వారికి లైన్ క్లియర్ అయింది. చంద్రబాబు చాణక్యాన్ని నెల్లూరు జిల్లా నాయకులు మెచ్చుకుంటున్నారు. నెల్లూరు జిల్లా ఉదయగిరిలో 2019లో వైసీపీ గెలిచింది. మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి వైసీపీ ఎమ్మెల్యేగా గెలిచినా కాలక్రమంలో ఆయన టీడీపీలో చేరారు. అల్రెడీ అక్కడ టీడీపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు పార్టీలోనే ఉన్నారు. అయితే గియితే వారిద్దర్లో ఒకరికి టికెట్ వస్తుందని అందరూ అనుకున్నారు. కానీ చంద్రబాబు అనూహ్యంగా అక్కడ ఓ ఎన్నారైని తెరపైకి తెచ్చారు. కాకర్ల సురేష్ అక్కడ టీడీపీ టికెట్ దక్కించుకున్నారు, ప్రచారం మొదలు పెట్టారు. వైసీపీనుంచి వచ్చి చేరిన మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, టీడీపీ టికెట్ లేకపోవడంతో దిగాలు పడి పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఇక బొల్లినేని రామారావు మాత్రం తనకు టికెట్ రాకపోవడంతో అలకబూనారు, కాకర్ల సురేష్ ని ఓడించి తీరతానంటూ ప్రతిజ్ఞ చేశారు. అక్కడితో టికెట్ దక్కిన సంతోషం కూడా కాకర్లకు లేకుండా పోయింది. మాజీ ఎమ్మెల్యే, తనకంటే ముందు టీడీపీ అభ్యర్థిగా చెలామణి అయిన బొల్లినేనితో వైరం తనకు మంచిది కాదని ఆయన కూడా కాస్త సైలెంట్ గా ఉన్నారు. బొల్లినేనిపై ఎక్కడా మాట తూలలేదు, ఆయన్ను విమర్శించలేదు. దీంతో చివరకు పంచాయితీ చంద్రబాబు వద్దకు చేరింది. ఇక్కడ చంద్రబాబు తన చాణక్యాన్ని ప్రదర్శించారు. మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావుకి టీడీపీ జాతీయ ఉపాధ్యక్ష పదవిని ఇచ్చారు. ఢిల్లీలో పార్టీ వ్యవహారాలు చక్కబెట్టాలని సూచించారు. ఆ పదవి వల్ల ఉపయోగం ఉన్నా లేకపోయినా బొల్లినేని కాదనలేకపోయారు. జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు చంద్రబాబుకు థ్యాంక్స్ చెప్పి ఉదయగిరికి వచ్చేశారు.ఇక ఉదయగిరిలో సీన్ మారింది. టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్.. బొల్లినేని రామారావుని కలసి అభినందనలు తెలిపారు. ఆయనకు పార్టీ జాతీయ ఉపాధ్యక్ష పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయనకున్న రాజకీయ అనుభవాన్ని జోడించి ముందుకు నడిపించాలని కోరారు. నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశం కూడా బొల్లినేని రామారావు ఆధ్వర్యంలో జరగడం విశేషం. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని 8 మండలాలకు సంబంధించిన కన్వీనర్ లు మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావుకు జాతీయస్థాయిలో పదవి రావడం పట్ల నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తానన్నారు బొల్లినేని. తన అనుచరులు, అభిమానులు కూడా తనమాటపైనే ఉండాలని, పార్టీకోసం పనిచేయాలని ఆదేశించారు. ఉదయగిరి నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థిని గెలిపించి చంద్రబాబుకి ఆ విజయాన్ని బహుమతిగా ఇస్తామన్నారు. మొత్తానికి ఇద్దరు నేతలు చేతులు కలపడంతో ఈ కథ సుఖాంతమైనట్టు తెలుస్తోంది.

# మానవ చరిత్ర మలుపుల గుట్టు విప్పిన మహోన్నతుడు కారల్ మార్క్స్

## -నేడు ఆయన వర్ధంతి



మానవ జాతి చరిత్ర అంతా అతీత శక్తుల, పుణ్యపురుషుల సృష్టింగా గోషిస్తుంటే మానవుడే చరిత్ర నిర్మత అన్న మహోన్నత వ్యక్తి కారల్ మార్క్స్ . ప్రకృతిలోని సకల జీవకోటికి భిన్నంగా మానవుడు పరికరాలు ఉత్పత్తి చేసి ప్రకృతిని తనకు బానిసగా చేసుకొని మానవ చరిత్రను తానే నిర్మించాడని మార్క్స్ ఉద్బోధించాడు .చారిత్రక భౌతిక వాదంతో గత చరిత్రనే కాదు భవిష్యత్ ఎలా నడుస్తుందో వివరించి చెప్పిన మహోన్నతుడు. అద్భుతమైన అధ్యయనంతో అనితర సాధ్యమైన కృషితో మానవజాతిని ప్రభావితం చేశాడు.

మరణించి 132 ఏళ్ళు లైనా ప్రపంచాని ప్రభావితం చేస్తూనే వున్నాడు. ఆయన చూపిన మార్గంలో కోటాను కోట్ల మంది పయనిస్తూనే వున్నారు.

మార్క్స్ జీవించి నాటిక ప్రపంచ పరిస్థితి

అప్పటికి వెనుకబడివున్న ఐరోపాఖండంలో "ఫూడలిజం"కు వ్యతిరేకంగా సాగిన పోరాటాలు కొత్తసమాజ నిర్మాణానికి బాటలువేశాయి. ఈ పోరాటాలు14వ శతాబ్దం నుండి సాంస్కృతిక పునరుజ్జీవనానికి బాటలే వేశాయి. 1455లో గూటెన్‌బర్గ్ అచ్చుయంత్రం తయారీ తో ప్రారంభించిన నూతన సాంకేతిక పరిజ్ఞానం 1765 ఆవిరి యంత్రం రంగంలోకి రావటంతో నూతనదశకు చేరింది. పెట్టుబడిదారీ వర్గంతోపాటు ఆవిర్భావించిన కార్మికవర్గం అర్ధబానిస జీవితానికి విముక్తి లభిస్తుందని అనుకున్న వేతన బానిస గా మార్చింది. "లాభం" లతో కొత్త దోపిడీకి తెరలేచింది.

ఈ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికవర్గం ఉదృతమైన పోరాటాలను ప్రారంభించింది. పనిగంటల తగ్గింపు, జీవించటానికి సరిపడే వేతనం, మెరుగైన పనిపరిస్థితులు, ప్రజాస్వామిక హక్కులకోసం కార్మిక సంఘాలు పెట్టుబడిదారీ,భూస్వామ్య ప్రభుత్వాలపై తిరుగుబాటు చేశాయి.

మార్క్స్ జీవనయానం: 1818 మే 5న ఐరోపా ఖండం జర్మనీలోని "ట్రయర్" నగరంలో కారల్ మార్క్స్ జన్మించాడు. తొమ్మిది మంది తోబుట్టువులలో మూడవవాడు "మార్క్స్". "ట్రయర్" నగరం ఫ్రెంచి విప్లవ ప్రభావం కలిగి నగరం. స్వేఛ్చా, స్వాతంత్ర్యాల గురించి చర్చ సాగుతుండేది. ఆ ప్రభావం మార్క్స్ కుటుంబంపై వుంది.

17 ఏళ్ళ వయసుకు స్కూలు చదువు ముగించిన మార్క్స్ గురించి ప్రోగ్రెస్ రిపోర్టులో ఇలా వుంది. "అతడు చాలా తెలివిగల విద్యార్థి. ప్రాచీన సాహిత్యంలోనూ, జర్మన్‌భాషలోనూ, చరిత్ర పాఠాల్లోనూ అత్యంత ప్రతిభ కనబరిచాడు. గణితంలో అమోఘమైన ప్రజ్ఞచూపాడు. ఫ్రెంచి భాష విషయంలో అంత పరిశ్రమ చేయనట్లుంది." ఈ విధంగా స్కూలు చదువులోనే మార్క్స్ ప్రతిభా వంతుడుగా వున్నాడు.

వృత్తి ఎంపికలో యువకుని భావాలు అనే తొలి వ్యాసంలోనే మార్క్స్ "అత్యధిక ప్రజలకు అమిత సంతోషం కలిగించే వాడే నిజమైన అదృష్టవంతుడు" అన్నాడు. ఆవిధంగానే తన జీవిత సర్వస్వాన్ని ప్రజల శాస్విత సంతోషానికి అంకితం చేసినవాడయ్యాడు. 1835 బెర్లిన్ విశ్వవిద్యాలయం నుండి "లా" పట్టాపొంది, 1839లో "డెమోక్రటిస్ ఎపిక్యురస్ తత్వాల మధ్య వ్యత్యాసం"అనే థీసిస్‌కు డాక్టరేట్ పొందాడు. ఆనాటి విప్లవభావాలను వంటబట్టించుకొన జర్మన్ తత్వవేత్త "హెగెల్" శిస్యుడుగా మారాడు. రాబర్డ్ఓపెన్, సెయింట్ సైమన్ రచనల అధ్యయనంతో సోషలిస్టుభావాలతో ముందడుగు వేశాడు. కొత్తభావాలతో పదునెక్కిన ఆయన ఒక ప్రగతిశీల పత్రికకు సంపాదకుడుగా మారి అనేక వ్యాసాలు ప్రచురించాడు. 1842లో ఎంగేల్సుతో పరిచయమై జీవిత పర్యంతం శ్రామికవర్గానికి నిజమైన మిత్రులుగా నిలబడ్డారు.

1843లో తను ప్రేమించిన "జెన్నీవేస్ట్‌ఫాలెన్" వివాహమాడాడు. నూతన పత్రికను ప్రారంభించటం కోసం ఫ్రాన్స్ రాజధాని పారిస్ చేరాడు. ఫ్రాన్స్ విప్లవం కార్మివర్గానికి ద్రోహం చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ "వ్యక్తిగత ఆస్తిపై ఆధారపడిన వ్యవస్థ కార్మికుల శ్రమను దోచుకునే అవకాశం పెట్టుబడిదారులకిచ్చింది" అని విశ్లేషించాడు. 1846లో "జర్మన్ భావజాలం" అనే గ్రంథం ద్వారా నూతనసిద్ధాంతమైన "చారిత్రక భౌతికవాద" సిద్ధంతం ప్రతిపాదించాడు.

" తత్వవేత్తలు ప్రపంచాన్ని పరిపరివిధాల వ్యాఖ్యానించారు. అసలు విషయం దాన్ని మార్చటం" అని ప్రతిపాదించాడు . కార్మికవర్గ సిద్ధాంతానికి శ్రీకారం చుట్టి పెట్టుబడిదారీ సిద్ధాంత సమర్ధకులతో పోరాటానికి కార్మికుల కు ఆయుధం ఇచ్చాడు.

# వేసవి అయ్యేంత వరకు బెంగళూరు వెళ్లకండి

బెంగళూరులో తీవ్ర నీటి ఎద్దడి వేధిస్తోంది. గేటెడ్ కమ్యూనిటీల్లో నివసించే ప్రజలు కూడా నీరు లేక అవసరాల కోసం వాష్‌రూమ్‌లను ఉపయోగించడానికి




సమీపంలోని మాల్స్‌కు వెళ్తున్నారని అక్కడి ఓ నివాసితుడు తెలిపాడు.స్నానాల కోసమైతే ఏకంగా జిమ్‌లకు వెళ్తున్నారని ఆ వ్యక్తి పేర్కొన్నాడు. సోషల్ మీడియా వెబ్‌సైట్ రెడ్డిట్ ద్వారా తాము ఎదుర్కొంటున్న నీటి సమస్యను ఆ నివాసి తెలియజేశాడు. ప్రెస్టీజ్ ఫాల్కన్ సిటీలోని ఒక ఫ్లాట్‌లో నివాసం ఉంటున్నట్లు పేర్కొన్న ఆ వ్యక్తి తమకు చుక్క నీరు రావడం లేదని వాపోయాడు. ఆ వ్యక్తి ఇంకా మాట్లాడుతూ.. అద్దె ఇళ్లల్లో ఉండే చాలా మంది తమ ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపోతున్నారనీ తెలిపాడు. మరికొందరు తాత్కాలిక వసతికి మారారనీ పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే.. నీరులేక టాయిలెట్ల దుర్వాసనను మీరు చాలా దూరం నుండి పసిగట్టవచ్చునీ, కొంత మంది స్థానికులు ప్రతిరోజు తమ కాలకృత్యాలు తీర్చుకోవడానికి సమీపంలోని ఫోరమ్ మాల్‌కు వెళ్లడం సర్వసాధారణమైపోయిందని ఆ వ్యక్తి తన పోస్ట్‌లో పేర్కొన్నాడు.

# 'నన్ను ఎవరూ కిడ్నాప్ చేయలేదు.. బీఆర్ఎస్‌లోనే ఉన్నా'



హైదరాబాద్: గత రెండు రోజులుగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పార్టీ మారబోతున్నారని వార్తలు వైరల్ అయ్యాయి. ఆయన బీఆర్ఎస్ పార్టీ మారి బీజేపీలో చేరుతున్నారని చర్చ జరిగింది.ఆయన పార్టీ మార్పుపై వరంగల్‌లో ఈరోజు హైడ్రామా కొనసాగింది. ఏకంగా ఆయన్ను బీజేపీలో చేరకుండా బీఆర్ఎస్ నాయకులే కిడ్నాప్ చేశారని బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆరూరి.. బీఆర్ఎస్ పార్టీ సీనియర్‌నేత ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి హైదరాబాద్ వచ్చి కేసీఆర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆరూరి రమేష్ మీడయాతో మాట్లాడారు. 'బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నా. అమిత్ షాను కలవలేదు.. కానీ, బీజేపీ నాయకులను మాత్రమే కలిశాను. మా పార్టీ నేతలే నన్ను తీసుకుని వచ్చారు. నన్ను బీఆర్ఎస్ నేతలు కిడ్నాప్ చేయలేదు. మా పార్టీ నేతలు నన్ను కిడ్నాప్ ఎందుకు చేస్తారు?' అని ఆరూరి స్పష్టత ఇచ్చారు.

# ఎంపీ, ఎమ్మెల్యే సీట్ల కేటాయింపులో కొప్పల వెలమ కమ్యూనిటీకి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

బొబ్బిలి,త్వరలో జరగబోయే అసెంబ్లీ, మరియు లోక్సభ ఎన్నికల్లో, రాష్ట్ర జనాభాలో నాలుగవ స్థానంలో ఉన్న కొప్పుల వెలమ కమ్యూనిటీ సామాజిక వర్గానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ,అన్ని జనరల్ స్థానాల్లోనూ కొప్పుల వెలమ అభ్యర్థులకు ఎమ్మెల్యే,ఎంపీ సీట్లు కేటాయించాలని,ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.బొబ్బిలి లోకబందు రెసిడెన్సి లో జరిగిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ,35 లక్షలకు పైగా జనాభా కలిగిన కొప్పులు వెలమ సామాజిక వర్గానికి అన్ని రాజకీయ పార్టీలు అన్యాయం చేస్తున్నాయని,దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.మా హక్కుల కోసం అవసరమైతే మేము నిరసనలు రాస్తారోకాలు,దీక్షలు చేపడతామని అన్నారు.

# గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం ఆరోగ్యానికి సంరక్ష..!

**పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలి..!**

**ఎంపీపీ శ్రీవిద్య, ఐసిడిఎస్, సిడిపిఓ నాగమణి..!**



శ్రీ ప్రస్థానం ప్రతినిధి భీమన్న రిపోర్టర్ :పెద్ద కడుబూరు మండల పరిషత్ కార్యాలయం నందు గ్రామంలో సూపర్వైజర్ విజయకుమార్ ఆధ్వర్యంలో పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా గర్భిణీలు,బాలింతలకు అవగాహన సదస్సు జరిగింది, ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీవిద్య, ఐసిడిఎస్, సిడిపిఓ నాగమణి,మాట్లాడుతూ పౌష్టికాహారం ఆరోగ్యానికి సంరక్షణ లాంటిదని స్పష్టం చేశారు అలాగే పౌష్టికాహార పద్ధతులను వివరించారు, తప్పనిసరిగా పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు అనంతరం కిట్లను పంపిణీ చేశారు, పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని తద్వారా రోగాలు దరికి రావని తెలిపారు, ఈ కార్యక్రమంలో, అంగన్వాడీ కార్యకర్తలు, జయమ్మ ,చిట్టెమ్మ, బాలింతలు, గర్భిణీలు, తదితరులు పాల్గొన్నారు,

# తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటాం..!

**తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు..!తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి..!**

**గ్రామ సర్పంచ్ మూలింటి లక్ష్మి, వైసిపి నాయకులు ముకిరెడ్డి..!**



శ్రీ ప్రస్థానం ప్రతినిధి భీమన్న రిపోర్టర్ :పెద్దకడబూర్ మండలంలోని పీకలబెట్ట గ్రామ ప్రజలకు వేసవికాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో కొత్త బోర్ వేయించినట్లు గ్రామ సర్పంచ్ మూలింటి లక్ష్మి, వైసిపి నాయకులు ముకిరెడ్డి, నాగరాజు తెలిపారు ,కొత్తగా వేయించిన బోరుకు మెకానిక్ పాలయ్య సహకారంతో పైపులు దింపారు, ఈ సందర్భంగా వైసీపీ నేత మూకిరెడ్డి, మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మౌలిక వసతుల కల్పనమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు, గ్రామ ప్రజలకు దాహార్తిని తీర్చడానికి బోరు వేయించామని స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

# మట్టి ఖర్చులకు వైసీపీ నేతలు ఆర్థిక సహాయం..!

**వైసిపి నాయకులు డీలర్ మహాదేవప్ప మహాదేవ్,..!**

శ్రీ ప్రస్థానం ప్రతినిధి భీమన్న రిపోర్టర్:పెద్ద కడుబూరు మండలం పరిధిలోని బాపుల దొడ్డి గ్రామానికి చెందిన చిరుతపల్లి అయ్యమ్మ అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందింది, నిరుపేద కుటుంబం కావడంతో సమాచారం తెలుసుకున్న వైసిపి నాయకులు డీలర్ మహాదేవ ,మహాదేవప్పలు, మట్టి ఖర్చులకు గాను యువనేత ప్రదీప్ రెడ్డి, సహకారంతో మృతురాలు కుమారునికి 5000 రూపాయలు నగదు అందజేశారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# భీమేశ్వరుని హుండీ ఆధాయం రూ. 29.46 లక్షలు



సామర్లకోట శ్రీ ప్రస్థానం ప్రతినిధి:ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన అయిన సామర్లకోట శ్రీ బాలత్రిపుర సుందరి సమేత శ్రీ చాళుక్య కుమార రామ భీమేశ్వరుని ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కుండి లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హుండీ ఆధాయం రూ. 29, 46, 474 వచ్చిందని ఈవో నీలకంఠం తెలిపారు.బుధవారం ఆలయంలో హుండీల ఆధాయ లెక్కింపు కార్యక్రమం ఆలయ కార్య నిర్వహణధికారి బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో చేపట్టారు.ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ దేవాదాయ శాఖ తనిఖీ అధికారి పర్యవేక్షణలో చేపట్టిన ఆధాయ లెక్కింపు అనంతరం అధికారి వివరాలు తెలిపారు.దర్శనం టికెట్ ల ద్వారా రూ. 9,00,910లు,వివిధ సేవల ద్వారా రూ. 92,517 లు,అన్నధానానికి రూ. 5,05,922 లు, హుండీల ద్వారా రూ. 12,00,080 లు, లడ్డూ ప్రసాదం ద్వారా రూ. 1,42,815 లు, పులిహోర విక్రయాల ద్వారా రూ. 1,04,830 లు వెరసి రూ. 29,46,474 ఆధాయం వచ్చినట్టు చెప్పారు.కాగా గతేడాది మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా రూ. 25,26,555 ఆధాయం రాగా ఈ ఏడాది రూ. 4,19,919 లు ఆధాయం అదనంగా వచ్చినట్టు ఆలయ అధికారి నీలకంఠం చెప్పారు.కాగా హుండీల ఆధాయం లెక్కింపు కార్యక్రమం లో ఆలయ సిబ్బంది,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సేవల నందించారు.

# కలలకు రెక్కలు పథకం మహిళలకు వరం: ఎమ్మెల్యే రాజప్ప




సామర్లకోట శ్రీ ప్రస్థానం ప్రతినిధి:కలలకు రెక్కలు అనే పేరుతో ఓ సరికొత్త పథకాన్ని తీసుకురావడం మహిళలకు వరం అని పెద్దాపురం శాసనసభ్యులు తెదేపా,జనసేన ఉమ్మడి అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు.బుధవారం ఆయన సామర్లకోట మండలం అచ్చంపేట క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మహిళా సాధికారత దిశగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు,జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ "కలలకు రెక్కలు" పథకం ద్వారా ముందడుగు వేయడం జరిగిందని అన్నారు.కలలకు రెక్కలు అనే పేరుతో ఓ సరికొత్త పథకాన్ని చంద్రబాబు మహిళల కోసం తీసుకొచ్చారన్నారు.ఆంధ్రప్రదేశ్ లో ఏ ఆడబిడ్డ కూడా చదువుకు సంబంధించి ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంటికి పరిమితం కాకూడదనే ఆలోచనతో నూతన పథకాన్ని తీసుకుని రావడం జరిగిందన్నారు.మహిళలకు వృత్తి పరమైన విద్యకు మార్గాలను అందించడంతో పాటు వారికి మరింత ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమన్నారు.ఇంటర్మీడియట్ విజయవంతంగా పూర్తి చేసిన మహిళలు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు.రాష్ట్రంలోని ఏ ఆడబిడ్డ కూడా ఆర్థిక పరిస్థితుల కారణంగా రాజీ పడకుండా వారి లక్ష్యాలను చేరుకునే దిశగా ఈ పథకం అడుగులు వేయిస్తుందన్నారు.ఈ పథకం కింద నమోదు చేసుకున్న మహిళలు తీసుకునే బ్యాంక్ రుణాలకు తెలుగుదేశం,జనసేన ఉమ్మడి ప్రభుత్వం బాధ్యత (హమీ) వహిస్తుందన్నారు.ఈ పథకం కింద కోర్సుల కోసం మహిళలు తీసుకునే మొత్తం రుణానికి సంబంధించిన వడ్డీని కూడా టీడీపీ- జనసేన ఉమ్మడి ప్రభుత్వం చెల్లిస్తుందనీ ఆయన అన్నారు.ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం,జెనసేన ఉమ్మడి నాయకత్వాన్ని బలపరచాలని ఎమ్మెల్యే రాజప్ప కోరారు.

# తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికులా పని చేయాలి

**ఆలూరు టీడీపీ మాజీ ఇంచార్జి బి. వీరభద్ర గౌడ్**



ఆలూరు ప్రస్థానం న్యూస్ మార్చి 13:- తెలుగుదేశం పార్టీ విజయానికి కోసం ప్రతి ఒక్కరూ సైనికుల పనిచేయాలని ఆలూరు తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ వర్యులు వీరభద్ర గౌడ్ కోరారు. బుధువారం ఆలూరు పట్టణంలో వ్యక్తిగత టీడీపీ కార్యాలయంలో టీడీపీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన ప్రియతమ నాయకులు ఆలూరు తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జి వర్యులు బి.వీరభద్ర గౌడ్ అలాగే యువ నాయకులు గిరి మల్లేష్ గౌడ్. ఈ కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గ ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు కలవడం జరిగింది. వీరభద్ర గౌడ్ తో, ఆలూరు నియోజకవర్గ పరిధిలో, పలు గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు రోడ్లు సమస్యలు ఉన్నాయి అని తెలిపారు.వీరభద్ర గౌడ్ సానుకూలంగా స్పందించి, రాష్టంలో , ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే, త్రాగునీరు , సాగునీరు అందిచడమే నా సంకల్పం అని తెలిపారు. వైసీపీ చేయలేని పనిని తెలుగుదేశం పార్టీ వచ్చిన వెంటనే చేసి చూపిస్తామన్నా ఆలూరు తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జి బి. వీరభద్ర గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బీవీజీ బృందం తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన జగనతోనే సాధ్యం

**:పెద్దాపురం ఇంచార్జి దొరబాబు**



సామర్లకోట శ్రీ ప్రస్థానం ప్రతినిధి:అన్ని వర్గాల ప్రజలకు సుపరిపాలన అందించి గ్రామాల అభివృద్ధిని సాధించడం ఒక్క జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే సాధ్యమవుతుందని పెద్దాపురం నియోజక వర్గ వైసీపీ ఇంచార్జి దవులూరిదొరబాబు అన్నారు.పెద్దాపురం మండలం చిన బ్రహ్మదేవం గ్రామంలో రూ. 34 లక్షలతో ఇంటింటికి కుళాయి జలజీవన్ నిధులతో చేపట్టిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఇంచార్జి దొరబాబు బుధవారం చేపట్టారు.తొలుత ఆయన కొబ్బరికాయ కొట్టి,వాలు ఓపెన్ చేసి మంచినీటి పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అడగకుండా పేదల అవసరాలు తెలుసుకుని వాటిని తీరుస్తున్న ముఖ్యమంత్రి గా జగన్ కు గుర్తింపు వచ్చిందాన్నారు.అందరికీ ఇళ్ళు ఇచ్చి,పలు రకాల పింఛన్లు అందించి,డ్వాక్రా రుణమాఫీ చేసి,రైతులకు భరోసా కల్పించి నాడు - నేడు ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తూ,అమ్మఒడి, విద్యా దీవెన,వసతి దీవెన వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తూ ప్రజలకు కష్టాన్ని కలిగించకుండా తల్లి వంటి ప్రేమను కనపరుస్తున్నారన్నారు.అలాంటి నాయకుణ్ణి మరోసారి ముఖ్యమంత్రిని చేసి ఋణం తీర్చుకోవాలన్నారు.అలాగే రానున్న ఎన్నికల్లో స్థానికునిగా ఎమ్మెల్యే పోటీలో ఉన్న నన్ను గెలిపించి నియోజక వర్గ అభివృద్ధికి తొడ్పాడాలని దొరబాబు కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దాపురం మండల జడ్పీటీసీ గవరసాన సూరిబాబు ,ఎంపీపీ పెంకే సత్యవతి, సర్పంచ్ కంచుమర్తి శ్రీను,ఎంపీటీసీ రాయి వెంకటేశ్వరావు,సొసైటీ అధ్యక్షులు నల్లల నాగేంద్రబాబు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ కెపాసిటర్ బ్యాంకుఏర్పాటు.

**విద్యుత్ కెపాసిటర్ బ్యాంకును ప్రారంభిస్తున్న విద్యుత్ అధికారులు.**

నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల పరిధిలోని చిన్న కంబలూరు విద్యుత్ సబ్ స్టేషన్ లో రూ 18 లక్షలతో కొత్తగా కెపాసిటర్ బ్యాంకును ఏర్పాటు చేసినట్లు విద్యుత్ ఏడి, రవికాంత చౌదరి, ఏ ఈ రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూకొత్తగా కెపాసిటర్ బ్యాంకును ఏర్పాటు చేయడం వలన చిన్న కంబలూరు పరిధిలో ఉన్న రైతులందరికీ లో వోల్టేజీ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు వీలవుతుందన్నారు. రైతులు విద్యుత్ అధికారులకు సహకరించి సకాలంలో బిల్లులు చెల్లించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



# నాగబాబు చేతుల మీదగా ఐదు లక్షలు బీమా చెక్ అందజేత

సామర్లకోట శ్రీ ప్రస్థానం ప్రతినిధి:సామర్లకోట మండలం పి.వేమవరం గ్రామానికి చెందిన కొండపల్లి శ్రీనివాసు గత కొన్ని నెలల క్రితం రోడ్డు యాక్సిడెంట్ మృతి చెందడం జరిగింది.కాగా శ్రీనివాస్ జనసేన క్రియాశీలక సభ్యత్వం పొంది ఉండటంతో పెద్దాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మల రామస్వామి (బాబు) శ్రీనివాస్ కుటుంబ సభ్యులను మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయానికి తీసుకుని వెళ్లి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు చేతుల మీదగా 5 లక్షల రూపాయలు క్రియాశీలక బీమా చెక్కును బుధవారం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పి.వేమవరం జనసేన నాయకులు మేడిది విఘ్నేశ్వర నాగబాబు,కొండపల్లి రాంబాబు లు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా బాపూరం క్షేత్ర ముఖ ద్వారం ప్రారంభోత్సవం..!

**బాపురం క్షేత్ర ముఖద్వారం ప్రారంభోత్సవ ర్యాలీ..!**

**ముఖ ద్వారం నిర్మాణ దాత రాయచూర్ కు చెందిన భారత్..!**





శ్రీ ప్రస్థాన ప్రతినిధి భీమన్న రిపోర్టర్ :పెద్ద కడబూరు మండలంలోని బాపురంలో వెలసిన శ్రీ గంగాదేవి క్షేత్ర ముఖద్వారం ప్రారంభోత్సవ అనంతరం భారీ ర్యాలీగా బుధవారం ముఖ్య అతిథులుగా హాజరైన వైసీపీ నేతలు ప్రదీప్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి ,రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవిచంద్రారెడ్డి, రఘురాం, పీఠాధిపతి బసలింగమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి బసలింగమ్మ అవ్వ ఆశీస్సులు పొంది, వారి చేతుల మీదుగా ప్రారంభించారు, అలాగే గంగావతి ఆలయం నుండి చిన్న తుంబలం క్రాస్ రోడ్ వరకు ఆట్ట హసంగ జరిగింది, మహిళలు చిన్నారులు కలుస్తాలతో మంగళ వాయిద్యాలతో వారి ఊరేగింపుగా ముఖ ద్వారం వద్దకు చేరుకున్నారు, ముఖద్వారం నిర్మాణ దాత కర్ణాటక రాయచూరు కు చెందిన భరత్, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది, గంగాదేవి ఆశీస్సులు గ్రామ ప్రజలకు మెండుగా ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో, వైసిపి నాయకులు కడ బూరి, వీరేష్, పులికనుమా సర్పంచ్ మహాదేవ్, యల్లప్ప, గ్రామ ప్రజలు భక్తాదులు, తదితరులు పాల్గొన్నారు,

# పెద్దకడబూరు నూతన డిప్యూటీ తహసీల్దార్ గా దీప బాధ్యతలు చేపట్టారు!



శ్రీ ప్రస్థానం ప్రతినిధి భీమన్న రిపోర్టర్ :పెద్దకడబూరు మండల డిప్యూటీ తహసీల్దార్ గా దీప బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. హ్వాళగుంద మండల డిప్యూటీ తహసీల్దార్ గా పనిచేస్తున్న దీప సాదారణ బదిలీపై ఇక్కడికి వచ్చింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్దకడబూరు మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.కార్యాలయంలో అందరి సహకారంతో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలియజేశారు.

# భాషలపై పట్టు ఉంటేనే ఉత్తమ ఫలితాలు సాధ్యం :డీఈవో రమేష్

సామర్లకోట శ్రీ ప్రస్థానం ప్రతినిధి:విద్యార్థులు అందరికీ తెలుగు,ఇంగ్లీష్ నందు చదవడం రాయడం ద్వారా మరియు గణితం నందు చతుర్విధ ప్రక్రియలపై పట్టు ఉంటే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని కాకినాడ డీఈవో పి.రమేష్ తెలిపారు.బుధవారం సామర్లకోట బచ్చుఫౌండేషన్ మునిసిపల్ ఉన్నతపాఠశాల ను జిల్లా విద్యా శాఖాధికారి పి.రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాటశాలలో ఉపయోగిస్తున్న ఐ.ఎఫ్.పి ల వినియోగం,టాబ్స్ వినియోగంపై విద్యార్థులకు,గైడ్ టీచర్లకు సమీక్ష నిర్వహించారు.పాఠశాలలో నేరుగా తొమ్మిదవ తరగతి లోనికి వెళ్లి విద్యార్థులను ఐ.ఎఫ్.పి ల కోసం,బైజుస్ ట్యాబుల వినియోగం కోసం అడిగి తెలుసుకుని,బైజుస్ కంటెంట్ వినియోగంలో ముందున్న విద్యార్థులను అభినందించారు.తదుపరి ఎన్ఎంఎంఎస్,పదవ తరగతి ఫలితాలు కోసం సమీక్ష నిర్వహించి,ఉపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చారు.క్వాంటిటీ ఆఫ్ రిజల్ట్స్ కంటే క్వాలిటీ ఆఫ్ రిజల్ట్స్ కు ప్రాధాన్యత ఇమ్మని తెలిపారు.పాటశాల పి. ఎం.ఎక్సలెన్సీ అవార్డు కోసం జిల్లాలో ఎంపికైన 25 పాఠశాలలలో ఈ పాటశాల ఉన్నందున మరింత శ్రద్ధ గా పని చేయడం ద్వారా మంచి పనితనాన్ని చూపాలన్నారు.సమీక్ష అనంతరం ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుల పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ,ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణను దుశ్శాలువ తో అభినందించారు.డీఈఓ తో పాటు ఎంఈఓ2, పీ.పుల్లయ్య,సిఆర్పి తనూజ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757